ఈనాటి

# తెలుగోడు

PRGI-NO-APTEL/25/A2739

EENAATI TELUGODU... Telugu Daily

https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 18 | గురువారం 16 అక్టోబర్ 2025 | పేజీలు - 8 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati



సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +




మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...

బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715


## విశాఖకు గూగుల్ ఘనత

# చంద్రన్నదే

**మారనున్న విశాఖ భవిత..లక్ష మందికిపైగా ఉపాధి**

**ఏఐ సంబంధిత అనేక కంపెనీలు రాష్ట్రానికి తెస్తాం**

**చరిత్ర సృష్టించడం చంద్రబాబుకే సాధ్యం**

**మీడియాతో మంత్రి నారాలోకేష్**



**అమరావతి, అక్టోబర్ 15 :**

గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలు మార్చిందని.. ఇప్పుడు గూగుల్ పెట్టుబడులతో విశాఖ రూపురేఖలు మారబోతున్నాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు.గూగుల్ పెట్టుబడితో లక్ష మందికి పైగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయని అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం డేటా సెంటర్ మాత్రమే కాదు.. ఏఐకి సంబంధించిన అనేక కంపెనీలు విశాఖకు వస్తున్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద రాష్ట్రానికి పరిశ్రమలు తరలివస్తున్నాయి.

మిగతా 2లో

## రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడుపుతున్న

# డబుల్ ఇంజిన్ సర్కార్

- గూగుల్‌తో ఒప్పందం చారిత్రాత్మక నిర్ణయం
- కేంద్రం సహకారంతోనే రాష్ట్రానికి లాభం
- గూగుల్ రావడంలో లోకేష్‌ది ప్రధాన పాత్ర
- 15బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్
- సీమజిల్లాలు ఉద్యాన పంటలకు కేంద్రాలు
- ప్రధాని పర్యటనను విజయవంతం చేద్దాం
- సీఎం చంద్రబాబు



**అమరావతి, అక్టోబర్ 15 :**

**ప్రధాని మోడీ** ఒకరోజు పర్యటనను విజయవంతం చేయాలని కూటమి నేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శ్రీశైలం, కర్నూలు పర్యటనలను గ్రాండ్ సక్సెస్ చేద్దామన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయని తెలిపారు. ఏపీలో గురువారం ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లా కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో సీఎం మాట్లాడారు.

మిగతా 2లో

## సిఎంకు జోగిరమేష్

# సవాల్

- లై డిటెక్టర్ పరీక్షలకు రెడీ
- ఇవి ఫేక్ గాళ్ల కుట్రలు
- తిరుమల, బెజవాడ గుళ్లలో ప్రమాణం చేస్తా..
- నా ఫోన్‌ని చెక్‌చేసుకోవచ్చు
- జనార్ధన్‌వద్ద ఫేక్ మెసేజులు
- సిఎం ప్రమాణం చేస్తారా..
- దిగజారుడు రాజకీయాలు చేస్తున్న చంద్రబాబు




**తాడేపల్లి, అక్టోబర్ 15:**

**నకిలీ** మద్యం కేసు ప్రధాన నిందితుడు జనార్ధన్రావుతో తనకు సంబంధాలు ఉన్నట్లు నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ నేత జోగి రమేష్ సీఎం చంద్రబాబు నాయుడికి సవాల్ విసిరారు. ఈ విషయంలో చిత్తశుద్ధి నిరూపించుకోవాల్సిన విషయం తనకు లేదని.. అయితే తీవ్ర ఆరోపణల నేపథ్యంలో లై డిటెక్టర్ పరీక్షలకు

మిగతా 2లో

## అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం




2లో

నమూనాను పరిశీలించిన సిఎంచంద్రబాబునాయుడు

# మీ పాత్రంలో మీరే మోడీ

- మేరా బూత్ సబ్సే మజ్‌బూత్ పై దిశా నిర్దేశం
- ప్రభుత్వ పథకాలపై ప్రజలకు గ్యారెంటీ ఇవ్వండి
- జీవికా యోజనా లబ్దిదారులతో సంభాషణ
- ఐక్య ఎన్డీఏ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం..
- బీహార్‌లో రెండుసార్లు దీపావళిని చూదాం..
- జీఎస్టీ తగ్గింపుపై ప్రజల్లో అవగాహన పెంచండి... బీజెపి కార్యకర్తలో ప్రధాని మోదీ



**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 15 :**

**బిహార్** అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు చేరువయ్యేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై ఆ రాష్ట్ర బీజేపీ బూత్ వర్కర్లకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలను నేరుగా కలుసుకుని తెలియజేయాలని సూచించారు. 'మేరా బూత్ సబ్సే మజబూత్' ప్రోగ్రాంలో భాగంగా 'నమో యాప్' ద్వారా ప్రధానమంత్రి పార్టీ కార్యకర్తలతో బుధవారం సంభాషించారు.

మిగతా 2లో

# కొత్తగా 190 108 అంబులెన్స్ వాహనాలు

- గోల్డెన్ అవర్స్ లోపే వైద్యం అందేవిధంగా చర్యలు
- పదేపదే రిపేరీలకొస్తున్న వాహనాలను తొలగిస్తాం..
- 56 అడ్వాన్స్‌డ్ లైఫ్ 108 వాహనాలు రాబోతున్నాయి..
- మంత్రి సత్యకుమార్ వెల్లడి..



మిగతా 2లో

**అమరావతి,, అక్టోబర్ 15:**

**రోడ్డు** ప్రమాదాలు, పాము కాట్లు వంటి అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు గోల్డెన్ అవర్ చాలా ముఖ్యం. ఇలాంటివి జరిగిన గంటలోపే ఆసుపత్రులకు తీసుకెళ్తే.. గాయాల తీవ్రత తగ్గే అవకాశం ఉంటుంది. తద్వారా బాధితులకు ప్రాణాపాయం కూడా తగ్గుతుంది. అందుకోసం అంబులెన్స్‌లు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే రాష్ట్రంలో అంబులెన్స్‌ల కొరత, పాత వాహనాల సమస్యను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో 190 కొత్త 108 వాహనాలను ప్రారంభించన్నట్లు ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. దీంతో రోగులకు, క్షతగాత్రులకు వేగవంతమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

## శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జునుడిని దర్శించుకుంట



2లో

ఎక్స్ వేదికగా తెలుగులో ప్రధాని మోడీ ట్వీట్

## పంచాయతీ పరిపాలన వ్యవస్థలో వినూత్న సంస్కరణలు.. డీ..సిఎం



2లో

డి..సిఎం పవన్‌కళ్యాణకు ఉద్యోగుల కృతజ్ఞతలు

## మరణ శిక్ష అమలులో పాత విధానమే



2లో

సుప్రీం కోర్టుకు కేంద్రం స్పష్టీ కరణ

# రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడుపుతున్న డబుల్ ఇంజిన్ సర్కార్

(మొదటి పేజీ (తరువాయి)

కేంద్ర సహకారంతో అనేక పాలసీలు, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రానికి పెద్దఎత్తున లాభం చేకూరు తోందని అన్నారు. ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ఢిల్లీలో నిన్న గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని ఇది చారిత్రాత్మక నిర్ణయమని హర్షం వ్యక్తం చేశారు సీఎం. 1998లో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రాకతో ఐటీ ఎకో సిస్టం ఏర్పడి.. నాలెడ్జి ఎకనామీకి పునాది పడిందని గుర్తుచేశారు. ఏపీకి గూగుల్ డేటా హబ్ రావటంలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ చొరవ ఉందన్నారు. గూగుల్ రావడానికి ఐటీ మంత్రి లోకేష్ ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ ప్రతినిధులతో సంప్రదించి రాష్ట్రానికి వచ్చేలా చేశారన్నారు. అతిపెద్ద ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ముందుకు వచ్చిందని.. దేశంలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అని సీఎం పేర్కొన్నారు. విభజనతో ఎదుర్కొన్న ఇబ్బందుల కంటే గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని వ్యాఖ్యలు చేశారు. పాలనా పరంగా అనేక తప్పులు చేశారని... వాటిని సరి చేయడానికే చాలా సమయం పట్టిందన్నారు. యోగాంధ్ర, అమరావతి రీస్టార్ట్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేశామన్నారు. ఇప్పుడు ప్రధాని మోదీ పాల్గొనే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దామని పిలుపునిస్తున్నట్లు తెలిపారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్కో కుటుంబానికి రూ.15 వేలు ఆదా అవుతుందన్నారు. నెక్స్ జెన్ సంస్కరణలపై నెల్లాళ్లుగా విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. రాయలసీమకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నామని.. సీమ జిల్లాలు ఉద్యావన పంటలకు కేంద్రంగా మారాయన్నారు. రాష్ట్రంలో పోర్టులు, రైల్వేల కనెక్టివిటీ ద్వారా సంపద సృష్టి జరుగుతోందని అన్నారు ముఖ్యమంత్రి. గత పాలకులు సీమలోని సాగునీటి ప్రాజెక్టులకు కనీసం 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. రాయలసీమ టూరిజం డెస్టినేషన్‌గా మారుస్తామని ప్రకటించారతిరుపతి, శ్రీశైలం, గండికోట లాంటి ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే లక్ష్యంగా అంతా పనిచేయాలని సూచించారు. రేపు కూడా ప్రధాని రూ.13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టుల



శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు. కర్నూలులో జీఎస్టీపై ప్రధాని సభకు సభకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. గ్రామ స్థాయి నుంచి మూడు పార్టీల నేతలు సమన్వయంతో ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. కూటమి నేతలంతా కలిసి ఓ మోడల్ స్టేట్‌గా రాష్టాన్ని అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. ప్రధాని మోదీ రాకతో శ్రీశైల క్షేత్రానికి ఒక మహర్దశ రాబోతోందని చెప్పుకొచ్చారు. తిరుమల తర్వాత జ్యోతిర్లింగం, శక్తిపీఠం ఉన్న క్షేత్రంగా శ్రీశైలం అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఇక గూగుల్ సంస్థను ఏపీకి తేవటంలో సీఎం, మంత్రి నారా లోకేష్ కృషి ప్రశంసనీయమని టెలికాన్ఫరెన్స్‌లో మంత్రులు, నేతలు కొనియాడారు.

# విశాఖకు..గూగుల్ ఘనత చంద్రన్నదే

(మొదటి పేజీ (తరువాయి)

చరిత్ర సృష్టించాలన్నా.. తిరగరాయాలన్నా చంద్రబాబుతోనే సాధ్యం. ఆనాడు కియా ఏర్పాటుతో చరిత్ర సృష్టించాం. విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెడుతోంది. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు అతిపెద్ద విజయం.

**నవంబర్‌లో మరిన్ని శుభవార్తలు**

ఉంటాయి. వైకాపా పేటీఎం బ్యాచ్ తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. డేటా సెంటర్ అంటే ఏంటో గతంలో పనిచేసిన మంత్రికి తెలుసా? నవంబర్ నుంచి విద్యుత్ ఛార్జీలు యూనిట్‌కు 13 పైసలు తగ్గేలా చర్యలు తీసుకుంటాం అని నారా లోకేశ్ తెలిపారు. సెప్టెంబర్ 2024లో గూగుల్ ప్రతినిధులు విశాఖ వచ్చినప్పుడు వారితో సమావేశమయ్యాను. వారికి డేటా సెంటర్ స్థలాన్ని చూపించాం. ఇది జరిగిన నెల రోజుల్లో యూఎస్ వెళ్లి గూగుల్ క్లౌడ్ నాయకత్వాన్ని కలిశా. నవంబర్‌లో గూగుల్ ప్రతినిధులు సీఎంను కలిశారు. ఇదే అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు అనేకసార్లు భేటీ అయ్యారు. అనేక చర్చల తర్వాత ఇంత పెద్ద పెట్టుబడి సాధ్యమైంది. భారీ పెట్టుబడులపై అన్ని చోట్లా చర్చలు జరుగుతున్నాయన్నారు. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని.. అభివృద్ధి వికేంద్రీకరణ మా లక్ష్యం. అనంతపురం, కర్నూలుకు పంప్డ్ స్టోరేజ్, సిమెంట్ ఫ్యాక్టరీలు వస్తున్నాయి. చిత్తూరు, కడపలో ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ ఎకో సిస్టమ్‌ను తీర్చిదిద్దుతున్నాం. శ్రీసిటీ గ్రేటర్ ఎకోసిస్టమ్‌లో అనేక పెట్టుబడులు తీసుకొస్తున్నాం. డైకెన్, బ్లూస్టార్, ఎల్జీ పెట్టుబడులు పెరుగుతున్నాయి. ప్రకాశం జిల్లాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతోంది. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ తీసుకొస్తున్నాం. ఉభయ గోదావరి జిల్లాల్లో ఆక్వాను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం. ఉత్తరాంధ్రలో టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి. అన్ని ప్రాంతాలను సమగ్ర అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం అని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ ప్రథమ స్థానంలో ఉంది. ఎంవోయూలపై సంతకాలు కాదు.. ఆచరణలో చేసి చూపిస్తున్నాం. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీకి కట్టుబడి ఉన్నాం. ఐటీ రంగంలోనే 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ఛాలెంజ్‌గా తీసుకున్నాం. ఏ ఒక్క కంపెనీ కూడా మన రాష్ట్రం నుంచి వెళ్లే పరిస్థితి రాదు. గత ఐదేళ్లలో ఏపీలో విధ్వంసం జరిగింది. అన్ని రాష్టాల్లో డబుల్ ఇంజిన్ సర్కార్లు ఉన్నాయి.. ఏపీలో మాత్రం డబుల్ ఇంజిన్ బుల్లెట్‌ట్రైన్ ఉంది. ఢిల్లీలో ప్రధాని మోదీ, ఏపీలో సీఎం చంద్రబాబు




కలిసి పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందన్నారు.

# అమరావతిలో పొట్టి శ్రీరాములు భారీ విగ్రహం

## 58అడుగుల భారీ విగ్రహం ఏర్పాటుకు నమూనాలు పరిశీలించిన సిఎం చంద్రబాబు

సచివాలయంలో ఏర్పాటు చేసిన 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం నమూనాలను బుధవారం సీఎం చంద్రబాబు పరిశీలించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి త్యాగానికి ప్రతీకగా నామకరణం చేశారు. రాజధాని ప్రాంతంలోని శాఖమూరులో కేటాయించిన 6.8 ఎకరాల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్, పొట్టిశ్రీరాములు స్మృతి వనాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఈ స్మృతి వనానికి గత నెల 3వ తేదీన మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. వచ్చే ఏడాది మార్చి 16న పొట్టి శ్రీరాములు 125వ జయంతి జరగబోతోంది. ఆ రోజు నాటికి ఈ స్మృతివనంలో పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో విగ్రహ డిజైన్లను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. ÷రిట్టి శ్రీరాములు విగ్రహానికి స్టాచ్యూ ఆఫ్ సాక్రి÷ల్గ÷స్ గా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దూండి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# రానున్న190 కొత్త108 అంబులెన్స్‌లు

(మొదటి పేజీ (తరువాయి)

రోడ్డు యక్సిడెంట్లు, పాము కాట్లు వంటి అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు గోల్డెన్ అవర్ అనేది చాలా కీలకం. ప్రమాదం జరిగిన గంటలోపు బాధితుడిని ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందిస్తే.. గాయాల తీవ్రత తగ్గే అవకాశం ఉంటుంది. గాయపడిన వ్యక్తి బతికే అవకాశాలు కూడా పెరుగుతాయి. ఈ అత్యవసర వైద్య సహాయం అందించాలంటే.. అంబులెన్స్‌లు కీలకం. అయితే రాష్ట్రంలో అంబులెన్స్‌ల కొరత ఉంది. ఉన్నవాటిలోనూ కొన్ని అంబులెన్స్‌లు తరచూ రిపేర్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో 190 కొత్త 108 వాహనాలు ప్రారంభించనున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

**గోల్డెన్ అవర్‌లోపే వైద్యం..**

ఇప్పుడున్న అంబులెన్స్‌లతో పాటు కొత్తగా ప్రారంభించనున్న 190 కొత్త అంబులెన్స్‌లు.. రోగులు, క్షతగాత్రులను మరింత వేగంగా ఆస్పత్రులకు తరలించేందుకు వీలవుతుందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో నిర్వహణ సరిగా లేక.. డొక్కు, తుక్కుగా తయారై.. తరచూ రిపేర్ అవుతున్న అంబులెన్స్‌లను తొలగిస్తామని చెప్పారు. వాటి స్థానంలో కొత్త అంబులెన్స్‌లు అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. ఫలితంగా గోల్డెన్ అవర్‌లోనే క్షతగాత్రులు వైద్యం సహాయం పొందుతారన్నారు. త్వరలో ప్రారంంభించనున్న 190 కొత్త 108 వాహనాల్లో.. 56 అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్, 136 బేసిక్ లైఫ్ సపోర్ట్ అంబులెన్సులు ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 650 అంబులెన్స్‌లు నడుస్తున్నాయని.. పాత వాటిని తొలగించి.. కొత్త వాటితో కలిపితే.. వాహనాల సంఖ్య 731కు చేరుకుంటుందని మంత్రి వివరించారు. గత ప్రభుత్వంలో నీలం, ఆకుపచ్చ రంగుల్లో అంబులెన్స్‌లు ఉండేవని చెప్పిన సత్య కుమార్.. కొత్త అంబులెన్స్‌లు నేషనల్ అంబులెన్స్ కోడ్ (%చీూాజ%) ప్రకారం తెలుగు, ఎరుపు రంగుల్లో ఉంటాయని వెల్లడించారు. గత నెలలోనే ప్రభుత్వం ఈ మేరకు పాత రంగులు మార్చుతున్నట్లు తెలిపింది.



# పంచాయతీ రాజ్ వ్యవస్థలో వినూత్నసంస్కరణలు

## డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు పంచాయతీరాజ్ ఉద్యోగుల కృతజ్ఞతలు

**అమరావతి,, అక్టోబర్ 15:**

ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి నాలుగు గ్రేడులుగా పంచాయతీలను వర్గీకరించడం శుభ పరిణామమని ఏపీ పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్ తెలిపింది. బుధవారం సాయంత్రం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో అసోసియేషన్ ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పవన్ కల్యాణ్ గారితో సమావేశమయ్యారు. పంచాయతీ పరిపాలన వ్యవస్థలో పునర్వ్యవస్థీకరణ చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "గ్రామాల్లో చక్కటి మౌలిక సదుపాయాలు కల్పించాలి. నాలుగు గ్రేడుల పంచాయతీల విధానం కచ్చితంగా గ్రామీణ ప్రజలకు మేలు చేస్తుంది. రూర్బన్ పంచాయతీలు గుర్తించి నవాటిలో పట్టణ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తాము. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతోనే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. స్థానిక సంస్థల పాలనలో పారదర్శకత తీసుకువచ్చేలా సంస్కరణలు తీసుకువచ్చాము. వీటిని క్షేత్ర స్థాయిలో అమలు చేయడంలో సిబ్బంది పాత్ర కీలకం" అన్నారు. పంచాయతీలను నాలుగు గ్రేడులుగా వర్గీకరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే వెసులుబాటు కలుగుతుందని అసోసియేషన్ ప్రతినిధులు చెప్పారు. 10 వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పన చేపట్టడంతో అందరూ సంతోషంగా ఉన్నామని, మరింత ఉత్తేజంతో విధులు చేపడతామని వివరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేసిన పలు అంశాలపై ఉప ముఖ్యమంత్రివర్యులు స్పందించి... వాటిపై పరిశీలన చేసి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు.



# సిఎంకు జోగిరమేష్ సవాల్

(మొదటి పేజీ (తరువాయి)

కూడా తాను సిద్ధమని అన్నారు. బుధవారం తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. నారావారి సారాను చంద్రబాబు ఏరులై పారిస్తున్నారు. టీడీపీ నేతలు నకిలీ మద్యాన్ని కుటీర పరిశ్రమల్లా నడిపిస్తున్నారు. టీడీపీ నేత జనార్దన్రావుతో నేను ఎలాంటి చాటింగ్ చేయలేదు. అది నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా తాను సిద్ధమని జోగి రమేష్ అన్నారు.తిరుమల వెంకన్న, బెజవాడ దుర్గమ్మ మీద కూడా ప్రమాణం చేస్తా. చంద్రబాబు ఇంట్లో కూడా ప్రమాణానికి నేను సిద్ధం. చంద్రబాబు ఆయన కుటుంబ సభ్యులతో ప్రమాణం చేయడానికి వస్తారా?. అవసరమైతే సత్య శోధన పరీక్ష(లై డిటెక్టర్)కు నేను సిద్ధం. నా సవాల్ను చంద్రబాబు స్వీకరిస్తారా? అని జోగి రమేష్ నిలదీశారు.నా ఫోన్ ఇస్తా చంద్రబాబు, లోకేష్ చెక్ చేస్కోండి. ఓ గౌడ కులస్థుడి మీద దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు. నీది ఓ బతుకేనా చంద్రబాబు? నా పేరు రిమాండ్ రిపోర్టులో ఉందా?.. ఫేక్ గాళ్లు కుట్రలు చేస్తున్నారు అంటూ మండిపడ్డారాయన.

# మీ ప్రాంతంలో మీరే మోడీ

(మొదటి పేజీ (తరువాయి)



ప్రతి కార్యకర్త తమ తమ ఏరియాల్లో మోదీనే. నా తరఫున ప్రభుత్వ పథకాలపై ప్రజలకు గ్యారెంటీ ఇవ్వండి' అని మోదీ సూచించారు. ప్రభుత్వ పథకాలకు, పౌరులకు మధ్య వారధిగా కార్యకర్తలు నిలవాలన్నారు. ప్రభుత్వ పథకాలతో ప్రజలకు ఏవిధమైన లబ్ధి చూకూరుతోందో ఇంటింటికి వెళ్లి వారికి వివరించాలని కోరారు. ఐక్య ఎన్డీయే ఈ ఎన్నికల్లో విజయాన్ని సాధించి, రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.'జీవికా యోజన' పథకంలో లబ్దిదారుగా ఉన్న పూర్ణియాకు చెందిన బీజేపీ కార్యకర్త మేఘా దేవితో మోదీ మాట్లాడుతూ, మహిళా లబ్దిదారులను కలుసుకుని ప్రభుత్వ పథకాలతో వారికి ఏ విధంగా మేలు జరుగుతుందో వివరించాలని సూచించారు. దీపావళి పండుగ వస్తున్నందున ఇంటింటికి వెళ్లి జీఎస్టీ తగ్గింపుతో మహిళలకు ఏవిధంగా లబ్ధి చేకూరుతోందో వివరించాలని, అందుకు సంబంధించిన డాటాను ఫోన్లలో రెడీ చేసుకుని ఆయా కుటుంబాలకు షేర్ చేయాలని సూచించారు. స్థానిక మహిళా గ్రూపులను కలుసుకుని వారి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని, వాటిని రికార్డు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని పేర్కొన్నారు.

ఈసారి బిహార్‌లో రెండుసార్లు దీపావళి రానుందని, మొదటిది అక్టోబర్ 20న అయితే రెండవది నవంబర్ 14న ఎన్డీయే సాధించబోయే విజయోత్సవమని అన్నారు. ఉమెన్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ ద్వారా బీహార్‌లోని 1.2 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూర్చామని చెప్పారు. కేంద్రం, నితీష్ కుమార్ ప్రభుత్వ హయాంలో అమలవుతున్న పథకాల లబ్ధిదారుల జాబితాను తయారు చేసుకోవాలని, సంక్షేమ పథకాల సక్సెస్ స్టోరీలతో కూడిన వీడియోలను తమతమ ఏరియాల్లోని కుటుంబాలకు షేర్ చేయాలని దిశానిర్దేశం చేశారు. ఓటింగ్‌ను పండుగలా జరుపుకోవాలని, కమ్యూనిటీ స్ఫూర్తిని పటిష్టం చేసేందుకు బూత్ టీమ్‌లు లంచ్ షేర్ చేసుకోవాలని అన్నారు. ఆర్జేడీ హయాంలోని ఆటవిక రాజ్యంలో ఎన్నో అకృత్యాలు జరిగాయని, అప్పటి తప్పిదాల పాలన, ప్రస్తుత అభివృద్ధి పాలనకు మధ్య తేడాను యువతకు తెలియజేసే ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. 'బూత్ పటిష్టంగా ఉంటే విజయం మరింత పటిష్టంగా ఉంటుంది' అంటూ కార్యకర్తలను మోదీ ఉత్సాహపరిచారు.

# మరణశిక్ష అమలులో పాతవిధానమే


**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 15:**

మరణశిక్షఅమలు విధానాన్ని మార్చే ఉద్దేశం లేదని కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. దేశంలో మరణశిక్ష పడిన ఖైదీలకు ప్రస్తుతం అనుసరిస్తున్న ఉరితీత విధానాన్ని తొలగించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై బుధవారం అత్యున్నత న్యాయస్థానం విచారణ జరిపింది. అయితే కేంద్రం ఇచ్చిన సమాధానంతో ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కాలానుగుణంగా మార్పులను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధంగా లేకపోవడమే ఇక్కడ సమస్య అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌ను సీనియర్ న్యాయవాది రిషి మల్హోత్రా దాఖలు చేశారు. కనీసం మరణశిక్ష పడిన ఖైదీకి.. ఉరితీతా? లేదా ప్రాణాంతక ఇంజెక్షనా? అని ఎంచుకునే అవకాశమైనా ఇవ్వాలని పిటిషనర్ కోరారు. అమెరికాలోని 49 రాష్ట్రాలు మరణశిక్ష అమలులో ప్రాణాంతక ఇంజెక్షన్ విధానాన్ని అనుసరిస్తున్నాయి. దీని వల్ల మరణ సమయంలో శిక్షపడ్డ నేరస్థుడికి తక్కువ వేదన ఉంటుందని ఇప్పటికే పలు అధ్యయనాల్లో తేలిందని పిటిషనర్ అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. పిటిషనర్ ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి దాన్ని పరిగణించేలా చూడాలని ప్రభుత్వం తరఫున వాదిస్తున్న న్యాయవాదికి సూచించారు. అయితే, పిటిషనర్ సూచన సాధ్యమయ్యేది కాదని.. దాన్ని ఇప్పటికే తమ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్నట్లు కేంద్రం తరఫు కౌన్సిల్ కోర్టుకు వివరించింది. ఇది విధానపరమైన నిర్ణయమని, దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందుకోసం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసే అంశాన్ని గతంలో పరిశీలించినట్లు కోర్టుకు తెలిపారు. కేంద్రం సమాధానంపై ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. కాలానుగుణంగా ఎన్నో అంశాల్లో మార్పులు వచ్చాయి. కానీ, ప్రభుత్వం మాత్రం ఆ మార్పులను స్వీకరించేందుకు సిద్ధంగా లేదు. అదే ఇక్కడ సమస్యగా మారిందని వ్యాఖ్యానించింది. అయితే, ప్రస్తుతానికి దీనిపై తాము ఎలాంటి విధానపరమైన ఆదేశాలు ఇవ్వలేమని పేర్కొంది. అనంతరం ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను నవంబరు 11వ తేదీకి వాయిదా వేసింది.

## నేడు శ్రీశైలంలో

# భ్రమరాంబ, మల్లికార్జునుడిని దర్శించుకుంటా.. మోడీ ట్వీట్

**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 15:**



ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లా లో గురువారం పర్యటించనున్నారు. ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. ప్రధాని పర్యటనలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో కర్నూలు జిల్లా పర్యటనపై ప్రధాని మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్ పెట్టారు. అచ్చమైన తెలుగులో ఈ ట్వీట్ పెట్టారు ప్రధాని మోదీ. ఆంధ్రప్రదేశ్‌లో 'రేపు అంటే అక్టోబర్ 16వ తేదీన పర్యటిస్తాను. శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేస్తాను. ఆ తర్వాత కర్నూలులో రూ.13, 400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటాను. ఈ పనులు విద్యుత్, రైల్వేలు, పెట్రోలియం, రక్షణ, పరిశ్రమలతో పాటు మరిన్ని రంగాలకు సంబంధించినవి ఉన్నాయని ప్రధాని మోదీ తన ట్వీట్ ద్వారా వెల్లడించారు.

# వరల్డ్ రికార్డ్స్‌లోకి భారీ సాయిబాబా విగ్రహం

## ప్రపంచంలోనే అతిపెద్ద ఏకశిల పాలరాయి సాయినాథుని విగ్రహం.. 9.5 అడుగుల ఎత్తు.. 7 టన్నుల బరువు మార్బుల్ విగ్రహం.. వరల్డ్ రికార్డ్స్ ఇండియా గుర్తింపు.. సర్టిఫికెట్ అందుకోబోతున్న మునిసిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ..



వరల్డ్ రికార్డులోకి ఎక్కిన శ్రీ షిర్డీ సాయిబాబా విగ్రహం

**తాడిపత్రి, అక్టోబర్ 15:**
అనిర్వచమైన కళా నైపుణ్యంతో ప్రపంచ గుర్తింపునకు సంబంధించి అసాధారణమైన శ్రీ షిర్డీ సాయిబాబా భారీ విగ్రహం తాడిపత్రిలో కేంద్ర బిందువుగా మారింది. ప్రపంచ రికార్డు అధికారిక ధ్రువీకరణ పత్రం ఈనెల 16న అందుకోబోతోంది. పట్టణంలోని సంజీవ్‌నగర్ ఐదవ రోడ్డు శ్రీ శివ సాయి ఆలయంలో వెలిసిన శ్రీ షిర్డీ సాయి బాబా విగ్రహం వరల్డ్ రికార్డ్స్ ఇండియాలో నమోదు అయ్యింది. మునిసిపల్ చైర్‌పర్సన్ జేసీ ప్రభాకర రెడ్డి శ్రీ షిర్డీ సాయిబాబా విగ్రహాన్ని 2024 ఏప్రిల్ 18న ప్రతిష్టించారు. ఈ సాయినాథుని విగ్రహం 9.5 అడుగుల ఎత్తు, 7 టన్నుల బరువుతో ప్రపంచంలోనే అతిపెద్ద ఏకశిలా శ్రీ షిర్డీ సాయిబాబా విగ్రహంగా భక్తులు కొనియాడారు. ఈ అద్భుతమైన పాలరాయి విగ్రహం ఊహకు అందనంత పెద్దది. సింగిల్ స్టోన్‌తో ఏకశిలా విగ్రహాన్ని అద్భుత శిల్పకళలో మలచడమంటే అది చాలా కష్టమైన పనిగా భావించవచ్చు. ఆ పాలరాయి విగ్రహాన్ని రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందిన నిపుణులైన శిల్పులు శ్రీ షిర్డీ సాయిబాబా విగ్రహాలకు భిన్నంగా సుందరమైన ముఖ కవళికలు, బట్టల మడతలు కూడా చాలా ఖచ్చితత్వంతో చెక్కారు. నేటి ఆధునిక కాలంలోమన ప్రాచీన శిల్పకళా సంప్రదాయాలకు ఈ పాలరాయి విగ్రహం నిదర్శనంగా నిలిచింది.

ఇదొక కళాత్మకమైన సాంస్కృతిక వారధిగా నిలుస్తుందని చెప్పవచ్చు. హిందూ సాంప్రదాయంలో మత విశ్వాసానికి కేంద్రానిగా ఈ ఆలయం మారుతుంది. రానున్న రోజుల్లో ది టెంపుల్ సిటీ ఆఫ్ రాయలసీమగా తాడిపత్రిని మారుద్దామన్న మునిసిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి కళలు సాకారం కానున్నాయి.

వరల్డ్ రికార్డ్స్ ఇండియా పరిశీలనలో తాడిపత్రిలోని శ్రీ శివ సాయి ఆలయంలోని శ్రీ షిర్డీ సాయిబాబా విగ్రహం ప్రపంచంలోనే అతిపెద్ద ఏకశిలా సాయినాధుని విగ్రహంగా ధ్రువీకరించడం జరిగింది. వరల్డ్ రికార్డ్స్ ఇండియా వారు మునిసిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర రెడ్డికి ఈనెల16న వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ ఇచ్చి, గౌరవంగా సత్కరించబోతున్నారు.




వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్

# పంపనూరు ఆలయ నిర్మాణానికి సహకరిస్తా

## 12కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు.. నిధుల విషయంపై చర్చ.. ఎమ్మెల్యే సునీతను కలిసిన ఈఓ, డీఈ, పూజారులు..

**ఆత్మకూరు, అక్టోబర్ 15:**
అనంతపురం జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆత్మకూరు మండలంలోని పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి నా వంతు సహకారం అందిస్తానని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించి ఆలయ కమిటీ, ఈఓ, డీఈ శ్రీనివాసులు, పూజారులు బుధవారం ఎమ్మెల్యే సునీతను కలిశారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేతో కలిసి పలు అంశాల పై చర్చించారు. మొత్తం ఆలయ నిర్మాణానికి రు.12కోట్ల రూపాయల వరకు ఖర్చవుతుందని వివరించారు. ఇందులో తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ఎంత నిధులు కోరాలి, కామన్ గుడ్ ఫండ్ నుంచి ఎంత నిధులు తీసుకోవాలన్న అంశాల గురించి చర్చించారు. ఇప్పటికే ఆలయం తరుపున కొంత మొత్తం మ్యాచింగ్ గ్రాంట్ ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు వారు తెలిపారు. మిగిలిన నిధులకు సంబంధించి ఎలా చేయాలన్న దానిపై చర్చించారు. దీనిపై త్వరలో టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలుద్దామని ఎమ్మెల్యే సునీత చెప్పారు. ఆలయానికి కావాల్సిన నిధులు తెప్పించేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ డి ఇ శ్రీనివాసులు, స్థపతి సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ ఇంజనీర్ హరిత, వేణుగోపాల్ రెడ్డి, రాము స్వామి, తదితరులు పాల్గొన్నారు



రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు క్యాంపు కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందచేస్తున్న దేవాదాయ శాఖ డీఈ శ్రీనివాసులు





పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ నిర్మాణం ప్లాన్ ఎమ్మెల్యే పరిటాల సునీతకు చూపిస్తున్న డీఈ శ్రీనివాసులు

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

## సన్ రైజర్స్ పాఠశాలలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి.. కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు.. కరస్పాండెంట్ మారెన్న, ఉపాధ్యాయ బృందం..

**బెళుగుప్ప, అక్టోబర్ 15:**
బెళుగుప్పలోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం శాస్త్రవేత్తగా, భారత రాష్ట్రపతిగా దేశానికి విశేష సేవలు అందించిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో కలిసి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం కరస్పాండెంట్ మారెన్న మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో 1931 అక్టోబర్ 15వ తేదీన జన్మించి, తండ్రి జైనులబ్దీన్, తల్లి ఆషియమ్మ ల కుటుంబం నిరుపేద అయినప్పటికీ చిన్నప్పటి నుంచే కలాం ఎంతో కష్టపడుతూ విద్యాభ్యాసం కొనసాగించారు. 1955లో మద్రాసులో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ లో చేరి మంచి ప్రతిభను సాధించారు. భారతదేశం అనేక శిఖనులను విజయవంతంగా ప్రయోగించడంలో కలాం విశేష కృషి చేశారన్నారు. అందుకే ఆయనను "మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" అని పిలుస్తారన్నారు. కలం రాజకీయంగా భారతదేశ అంతర్జాతీయ సంబంధాలలో మరింత దృఢమైన నిర్ణయాలు తీసుకుని నిర్ణయాత్మక పాత్ర పోషించాలని కోరుకొన్నారు. తాను సుదీర్ఘకాలం కృషిచేసి అభివృద్ధి చేసిన అన్వాయిదా కార్యక్రమం కాబోయే ప్రపంచ ప్రబల శక్తిగా భారతదేశ స్థానాన్ని సుస్థిరం చేసే సాధనాల్లో ఒకటిగా అతను భావించారన్నారు. దేశ యువతను వెన్ను తట్టి ప్రోత్సహించే ఉద్దేశంతో పాటకుల్ని ఉత్తేజితులని చేసే తన ఆత్మ కథ వింగ్స్ ఆఫ్ ఫైర్ లాంటి పుస్తకాలు రాశారన్నారు. ఆయనకు పిల్లలంటే చాలా ఇష్టమని 2015 జూలై 27వ తేదీన తుది శ్వాస విడిచారని, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచన చేస్తూ చదవాలని, మీరు కూడా కలాం మాదిరిగా శాస్త్రవేత్తలు కావాలని మీరు కూడా కలాం మాదిరిగా శాస్త్రవేత్తలు కావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మారెన్న, డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయ బృందం సంధ్య, శైలజ, భారతి,ఎర్రి స్వామి, నాగవేణి, నవీన, శిరీష, మాలశ్రీ, అంజలి, విద్యార్థులు పాల్గొన్నారు.



సన్ రైజర్స్ పాఠశాలలో భారతరత్న అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పిస్తున్న కరస్పాండెంట్ మారెన్న, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు

# అమృతమూర్తి ధన్వంతరి జయంతి

## సంజీవిని స్వరం జయప్రదం చేద్దాం.. రజక కార్పొరేషన్ డైరెక్టర్ యల్లన్నగారి రామాంజనేయులు ..

**తాడిపత్రి, అక్టోబర్ 15:**
భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అమృతమూర్తి ధన్వంతరి జయంతి, సంజీవిని స్వరం వేడుకలను జయప్రదం చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్‌ఛార్జ్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ యల్లన్నగారి రామాంజనేయులు పేర్కొన్నారు. నాయీబ్రాహ్మణ నాయకులు, భజంత్రీ, నాదస్వర ప్రతి కళాకారులు, ఆయుర్వేద వైద్యులతో కలసి బుధవారం బీజేపీ నేతలు కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా యల్లన్నగారి రామాంజనేయులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ ఆదేశాలతో

అమృతమూర్తి ధన్వంతరి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. అమృత మూర్తి ధన్వంతరి జయంతి సౌందర్యం, సంజీవనం, సంగీతం ప్రతిబింబించేలా భారత సాంస్కృతిక జీవన ప్రయాణంలో భాగమైన నాయీ బ్రాహ్మణ సోదరులతో కలసి భారతీయ జనతా పార్టీ ధన్వంతరి జయంతి సంజీవిని స్వరం పేరున ఈనెల18న ఉదయం 8 గంటలకు తిరుపతి గాంధీ భవన్ వద్ద అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణ నాయకులు, కళాకారులు, వైద్యులతో సమావేశాలు నిర్వహించి అందరిని సంఘటితం చేశారని తెలిపారు.

సంజీవిని స్వరం కార్యక్రమంలో ధన్వంతరి శోభాయాత్ర, వివిధ స్వదేశీ స్టాల్స్, సభ ఉంటుందన్నారు. నాయీ బ్రాహ్మణ కళాకారులు, చేతివృత్తిదారులు, ఆయుర్వేద వైద్యులు పాల్గొనే కనువిందైన ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని భారతీయ జనతా ఒబిసి మోర్చా ఆంధ్రప్రదేశ్ శాఖ పిలుపు ఇచ్చిందని తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన ఆత్మనిర్భర్ భారత్, వికసిత భారత్ లక్ష్యాలలో అందరూ భాగస్వామ్యం అవ్వాలని, ఈ లక్ష్యాలు నెరవేర్చాలి అంటే స్వదేశీ ఉద్యమంలో పాల్గొనాలన్నారు. "స్వ" సంస్కృతులైన చేతి వృత్తులు, సాంప్రదాయ వృత్తులు, గురు పరంపర వృత్తులను గౌరవించాలని, కాపాడు కోవాలని, ఆయా సమాజాలు గౌరవాన్ని పొందాలన్నారు. ఈనెల18న తిరుపతి గాంధీ భవన్ వద్ద నిర్వహించే ధన్వంతరి జయంతి, సంజీవిని స్వరం కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం బీజేపీ నేతలు నాయి బ్రాహ్మణ సోదరులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులు, వివర్ సెల్ జిల్లా కన్వీనర్ నారాయణస్వామి, బీజేపీ జిల్లా గ్రంధాలయ కన్వీనర్ గంగాధర్ యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శివ సంజీవ, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు నాగరాజు, ఓబీసీ మోర్చా పట్టణ కార్యదర్శి మధు, నాయి బ్రాహ్మణ సోదరులు బాలచంద్ర, నాగభూషణ, బాలాజీ పాల్గొన్నారు.



నాయీ బ్రాహ్మణులను ఆహ్వానిస్తున్న దృశ్యం



కరపత్రాలను విడుదల చేస్తున్న బీజేపీ నేతలు



అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

**తాడిపత్రి, అక్టోబర్ 15:**
భారతదేశం గర్వించదగిన శాస్త్రవేత్త, భారతదేశ 11వ రాష్ట్రపతి అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం జయంతిని బుధవారం దూదేకుల నూర్ బాషా సేవా సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్షుడు హుస్సేన్ పీరా మాట్లాడుతూ అబ్దుల్ కలాం రామేశ్వరంలో పేద కుటుంబంలో పుట్టి, క్షిపణి సాంకేతిక పరిజ్ఞానంలో విశేష కృషి చేసి, మిస్సైల్ మ్యాన్ గా ప్రసిద్ధి చెందారన్నారు. రాష్ట్రపతిగా తన నిరాడంబరమైన విధానాలు, ప్రజలతో అనుబంధం కారణంగా పీపుల్స్ ప్రెసిడెంట్ గా పేరు పొందారని, జీవితం త్యాగం, కష్టపడే తత్వం, అకుంఠిత దీక్షకు నిదర్శనమన్నారు. దేశానికి చేసిన సేవలు, శాస్త్ర, సాంకేతిక రంగాలలో అబ్దుల్ కలాం చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయంగా ఉంటాయన్నారు. అబ్దుల్ కలాం యువతను ఉద్దేశించి చెప్పిన స్ఫూర్తిదాయకమైన మాటలు నేటికీ ఎంతోమందికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో దూదేకుల నూర్ బాషా సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే

**ఆత్మకూరు, అక్టోబర్ 15:**
గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా ఆత్మకూరు కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చేతులు శుభ్రంగా కడుక్కోకపోవడం వల్ల వచ్చే వ్యాధులైన డయేరియా, టైఫాయిడ్, కలరా మొదలగు వ్యాధుల గురించి ఎంపీడీవో లక్ష్మీ నరసింహ తెలియపరిచారు. వ్యాధికారక సూక్ష్మక్రిములు ఎన్నో చేతుల పైన శరీరం పైన మన చుట్టూ ఉంటాయని చేతులు శుభ్రం చేసుకోకపోవడం వల్ల అవి మనం భుజించే ఆహారంతోపాటు మనలోనికి వెళ్లి మనకు నీళ్ల విరేచనాలు వాంతులు మొదలగు వ్యాధులు కలుగజేస్తాయన్నారు. ఈ డయేరియా వల్ల ప్రాణాపాయం జరిగేటటువంటి అవకాశం కూడా ఉంటుందని కావున ప్రతి ఒక్కరూ టాయిలెట్లకు వెళ్లొచ్చిన తర్వాత ఎటువంటి ఆహార పదార్థాలు తీసుకోకముందే తప్పకుండా సబ్బుతో చేతులు శుభ్రంగా కడుకోవాలని, 7 రకాల పద్ధతులను కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ లక్ష్మీ నరసింహ ఏఈ ఆర్ డబ్ల్యూఎస్ శివకుమార్ ప్రిన్సిపాల్ లీమరోస్, పంచాయతి కార్యదర్శి సాదిక్ వలి, సిఆర్పి బసమ్మ, ఏఎన్ఎం సౌజన్య, ఎం సి ఓ ఆరోగ్యం రెడ్డి అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించిన దృశ్యం



చేతుల పరిశుభ్రతపై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో లక్ష్మీ నరసింహ

# భవిష్యత్ స్టార్టప్స్‌కు పునాది

## కొత్త ఆవిష్కరణల యుగానికి నాంది పలకాలి..

**గుత్తి, అక్టోబర్ 15:**
అత్యంత ఉన్నతమైన ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని స్టార్టప్‌లుగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు పిలుపునిచ్చారు. కళాశాలలో గత వారం రోజులుగా కొనసాగుతున్న "ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్" గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విజయవంతంగా బుధవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో చివరి సంవత్సరం ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులు చురుకైన ఆసక్తితో పాల్గొని, స్టార్ట్‌అప్స్ ప్రారంభం, వ్యాపార వ్యూహాలు, ప్రభుత్వ సబ్సిడీలు, మరియు వ్యాపార ఆవిష్కరణలపై విలువైన జ్ఞానాన్ని పొందారు. ప్రముఖ బిజినెస్ డెవలప్‌మెంట్ ట్రైనర్ బోధిసత్వ కుందు విద్యార్థుల్లో స్టార్ట్‌అప్ జ్వాల రగిలించారు. ఆయన విద్యార్థులకు స్టార్ట్‌అప్స్ ప్రారంభించడానికి అవసరమైన దశలవారీ ప్రణాళిక, ఆచరణాత్మక వ్యూహాలు మరియు రిస్క్ మేనేజ్‌మెంట్ పై అద్భుతంగా వివరణ ఇచ్చారు. విద్యార్థులు ఆయనతో చురుకైన చర్చల్లో పాల్గొని, కొత్త ఆలోచనలకు ప్రేరణ పొందారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉద్యమితా దృక్పథం, సృజనాత్మక ఆలోచన, మరియు స్వయం ఉపాధి స్ఫూర్తిను నింపి, వారి భవిష్యత్తు మార్గాన్ని వెలుగులోకి తెచ్చింది. కార్యక్రమంలో కరస్పాండెంట్ వీకే. పద్మావతమ్మ, డైరెక్టర్ శ్రీ వాణీ, ఎండి రఘునాథరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఏవో ఇంతియాజ్ బాషా, ప్లేస్మెంట్ అధికారి తన్వీర్ పాల్గొన్నారు.



గేట్స్ కళాశాలలో జరిగిన స్టార్ట్ ఆప్ ముగింపు వేడుకల్లో పాల్గొన్న కళాశాల యాజమాన్యం, విద్యార్థులు






గేట్స్ కళాశాలలో జరిగిన స్టార్ట్ ఆప్ ముగింపు వేడుకల్లో పాల్గొన్న కళాశాల యాజమాన్యం, విద్యార్థులు

# అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలు

**గుత్తి, అక్టోబర్ 15:**
గుత్తి పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్. ఏ.పి.జె అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సెక్రెటరీ రామ్‌మోహన్, స్వర్ణాంబ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశ ప్రతిష్ట తను ఇనుమడింప జెసి ,భారత రక్షణ రంగ బలోపేతానికి కృషి చేసిన ఆధునిక పితామహుడు, అపర మేధావి, నిరాడంబరునికి ఘనంగా నివాళులర్పిచుకుందామని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, సెక్రెటరీ రామ్ మోహన్,కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, నారాయణరెడ్డి, చెన్నారెడ్డి, శామ్యూల్, లక్ష్మి నారాయణ రెడ్డి, మద్దిలేటి, దేవదాస్,నారాయణ శెట్టి,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



అబ్దుల్ కలాం జయంతి వేడుకలు నిర్వహిస్తున్న పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు



వినతిపత్రం అందిస్తున్న ప్రజలు

# డ్రైనేజీ సమస్యపై ప్రజల ఆవేదన

**ముదిగుబ్బ, అక్టోబర్ 15:**
ముదిగుబ్బ పట్టణంలో కొత్తగా నిర్మిస్తున్న డ్రైనేజీ పనుల వలన మురికినీరు తమ ఇళ్ల వద్ద కొచ్చి నిలిచిపోనుందని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. బస్టాండ్ ప్రాంతం నుంచి డ్రైనేజీ ద్వారా మురికి నీటిని తెచ్చి ఆంధ్ర బ్యాంక్ వద్ద ఉన్న కల్వర్ట్ లోకి తెలపడంతో ఈ ప్రాంతంలో మురికినీరు ముందుకు సాగక నిలిచిపోయే ప్రమాదం ఉందని దీంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో దుర్వాసన వ్యాధులు వ్యాపిస్తున్నాయి. దీని కారణంగా పిల్లలు, వృద్దులు, ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నట్లు తెలిపారు. 13వ వార్డుకు చెందిన మహిళలతో పాటు తెలుగు మహిళా అధ్యక్షురాలు పి.రాధమ్మ సమస్య పరిష్కారమయ్యే వరకు సైడ్ కాలువ పనులను తాత్కాలికంగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అందుకు సంబంధించిన వినతిని ముదిగుబ్బ మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ కు అందజేశారు. సంబంధిత శాఖాధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లి త్వరలో పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.



రైతు సేవ కేంద్రం సిబ్బందికి శిక్షణనిస్తున్న దృశ్యం

# రైతు సేవా కేంద్రం సిబ్బందికి శిక్షణ

**నల్లమాడ, అక్టోబర్ 15:**
నల్లమాడ వ్యవసాయ అధికారి కార్యాలయంలో రైతు సేవా కేంద్రం సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ శ్రీనివాసులు కంది, మొక్కజొన్న, రాగి పంట కూత ప్రయోగాల గురించి శిక్షణ ఇచ్చారు. వేరుశనగ వరి పంటలో కొత్త ప్రయోగాలు ఏ విధంగా నిర్వహించాలని విషయాలపై అసిస్టెంట్ స్టాటిస్టికల్ అధికారి హర్ష గోవర్ధన్ రెడ్డి శిక్షణ నిర్వహించారు. అదేవిధంగా రైతన్నలు సాగు చేసే ప్రతి పంటలో అధిక దిగుబడులు సాధించేందుకు అవసరమైన సూచనలు సలహాలు నిరంతరం ఇస్తుండాలన్నారు. పై అధికారుల ఆదేశాల మేరకు శాఖ పరంగా ప్రతి పనిలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్, వ్యవసాయ విస్తరణ అధికారి రంగాచారి, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



రైతు సేవ కేంద్రం సిబ్బందికి శిక్షణనిస్తున్న దృశ్యం

# పంటకోత ప్రయోగాలపై శిక్షణ

**ముదిగుబ్బ, అక్టోబర్ 15:**
మండల వ్యవసాయ కార్యాలయంలో బుధవారం పంటకోత ప్రయోగాలపై గ్రామ వ్యవసాయ సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... పంటకోత ప్రయోగాలు వ్యవసాయ రంగంలో అత్యంత ప్రాముఖ్యమున్నవని, దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో వ్యవసాయ రంగం వాటాను అంచనా వేయడంలో ఈ ప్రయోగాలు కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి ప్రయోగాల ద్వారా వాస్తవ దిగుబడి వివరాలు లభించి, వ్యవసాయ విధానాల రూపకల్పనకు, రైతులకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకోవడంలో సాయపడతాయని చెప్పారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద ఈ సంవత్సరం గ్రామ యూనిట్‌గా కంది పంటను ఎంపిక చేసినట్లు చెప్పారు. అందుకు అనుగుణంగా 10 మీటర్ల పొడవు, 10 మీటర్ల వెడల్పు కలిగిన విస్తీర్ణంలోని పంటను కోతకోసి ప్రయోగాలు నిర్వహించాలనీ, ప్రాథమిక కార్యకర్తలుగా ఉన్న వ్యవసాయ శాఖ సిబ్బంది ఈ ప్రయోగాలను ఎలాంటి పద్ధతిలో చేపట్టాలో వివరించారు. ఈ కార్యక్రమంలో కదిరి వ్యవసాయ అభివృద్ధి అధికారి సనావుల్లా, ముదిగుబ్బ మండల వ్యవసాయ అధికారి రవీంద్ర, సహాయ గణాంక అధికారి చంద్రశేఖర్, మండలంలోని పలు గ్రామాల రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# భారతావనికే దార్శనికుడు అబ్దుల్ కలాం

**నల్లమాడ, అక్టోబర్ 15:**
మిస్సైల్ మెన్, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఈ భారతావనికే దర్శనికుడని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా నల్లమాడ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ సిబ్బంది కలాం విగ్రహానికి పూలమాల లేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు కలాం లాంటి మహోన్నత వ్యక్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టి, పట్టుదలతో విద్యాభ్యాసాన్ని పూర్తి చేసి, ఈ భారతావనికే స్ఫూర్తిదాయకుడిగా నిలిచారన్నారు. ఆయన రాష్ట్రపతిగా కొనసాగినంత కాలం ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రపంచ దేశాల్లోనే భారతదేశానికి గొప్ప రాష్ట్రపతి ఉన్న దేశమని పేరును గడించారన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి జయంతి రోజున ప్రతి భారతీయుడు అబ్దుల్ కలాం స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయశంకర్, సురేష్, అలీపిరా, శ్రీనివాస్ రెడ్డి, రాధిక, అనురాధ, పద్మావతి, శంకరప్ప, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అబ్దుల్ కలాంకు నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయ సిబ్బంది

# విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన

**ముదిగుబ్బ, అక్టోబర్ 15:**
రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ, శక్తి మైత్రి మహిళా సంఘం సంయుక్తంగా ఆధ్వర్యంలో బుధవారం ముదిగుబ్బ ప్రభుత్వ బాలుర పాఠశాల, జూనియర్ కళాశాలలో హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రాజెక్ట్ మేనేజర్ నవీన్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరైప్రసంగించారు. హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఏ విధంగా వ్యాపిస్తుంది, దాని నుండి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గుర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యాధిగ్రస్తుల పట్ల సమాజం వివక్షత చూపకూడదని, వారిని చిన్నచూపు చూడకుండా స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా హెచ్ఐవి,ఎయిడ్స్, క్షయవ్యాధి (టిబి) ఉన్న వారితో సంబంధం, సుఖవ్యాధుల లక్షణాలు, చికిత్స విధానాలు, కండోమ్ వినియోగం ప్రాముఖ్యత గురించి వివరించారు. 2017లో అమలులోకి వచ్చిన హెచ్ఐవి, ఎయిడ్స్ యాక్ట్, ఏఆర్టి మందుల ప్రయోజనాలు, ఏపీఎస్ఏసిఎస్ యాప్ వినియోగం, టోల్ ఫ్రీ నంబర్ 1097 ద్వారా అందుబాటులో ఉన్న సేవల గురించి తెలియజేశారు. అలాంటివారు మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాలు ఎక్కువ అని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సెలర్ వెంకటనారాయణ, శక్తి మైత్రి మహిళా సంఘం ప్రాజెక్ట్ మేనేజర్ నవీన్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ రామరాజు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# ముదిగుబ్బ మండలంలో వరుస దొంగతనాలు

## భయాందోళనకు గురవుతున్న ప్రజలు ఇళ్లు, దేవాలయాలపై దొంగల కన్ను.. పోలీసులకు సవాలు..

**ముదిగుబ్బ, అక్టోబర్ 15:**
ముదిగుబ్బ మండలంలో దొంగతనాలు రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. దేవాలయాలు, ఇళ్లు, దుకాణాలు, వాహనాలు అన్నీ దొంగల లక్ష్యంగా మారుతున్నాయి. బుధవారం వేకుజామున మర్తాడు గ్రామంలో నేలకోటమ్మ తల్లి దేవాలయంలో బుధవారం రాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. గ్రామస్తులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. దొంగలు దేవాలయ తాళాలు పగలగొట్టి హుండీలోని నగదును ఎత్తుకెళ్లారు. గుడి ముందు ఉన్న అమ్మవారి త్రిశూలంతోనే ప్రధాన వాకిలి తాళం పగలగొట్టి లోనికి చొరబడ్డారని భావిస్తున్నారు. ఈ ఘటనలో దొంగకు గాయమై, దేవాలయం లోపల అమ్మవారి ఎదుట కొన్ని చుక్కల రక్తం పడినట్లు స్థానికులు తెలిపారు. ఇది ఒక్క ఘటన మాత్రమే కాదు. గత నెల 8న భూదనంపల్లి గ్రామంలోని బోధలమ్మ దేవాలయంలో కూడా ఇదే తరహా చోరీ జరిగింది. అప్పుడు దొంగలు ఉండిని పగలగొట్టి హుండీలోని నగదుతోపాటు అక్కడున్న సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. దీంతో పోలీసులు దొంగల జాడ కనుక్కోవడంలో ఇబ్బంది పడ్డారు. ఇదేవిధంగా సెప్టెంబర్ 17న ముదిగుబ్బ సాయినగర్‌లో జాకీర్ హుస్సేన్ అనే వ్యక్తి ఇంట్లో దొంగతనం జరిగింది. ఇంట్లో ఎవరూ లేని సమయాన్నీ ఆసరాగా తీసుకున్న దొంగలు తాళాలు పగలగొట్టి, ఎనిమిది తులాల బంగారం దోచుకెళ్లారు. ఆ ఘటనకు నెల గడవకముందే, సెప్టెంబర్ 28న నాయి బ్రాహ్మణ కాలనీలో రమణమ్మ అనే మహిళ ఇంట్లో మరో దొంగతనం జరిగింది. దొంగలు బీరువాను పగులగొట్టి అందులో ఉంచిన ఆరు తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. ఇదే కాదు, ఇటీవల ముదిగుబ్బలో రెండు దుకాణాలలో కూడా దొంగలు కన్నేశారు. వాటిలో సుమారు రూ.70 వేల నగదు దోచుకెళ్లగా, వాసవి నగర్‌లో ఒక ద్విచక్ర వాహనాన్ని కూడా ఎత్తుకెళ్లారు. ఈ వరుస దొంగతనాలు పోలీసులకు పెద్ద తలనొప్పిగా మారాయి. రాత్రిపూట గస్తీ తగ్గడం, కొన్ని ప్రాంతాల్లో లైట్లు లేకపోవడం దొంగలకు అనుకూలంగా మారిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజలు తమ ఆస్తులను కాపాడుకునే దిశగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీస్ అధికారులు సూచిస్తున్నారు. గ్రామాల వారీగా గస్తీ బలగాలను పెంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. "దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేక టీంని ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలి" అని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ ఘటనలపై ముదిగుబ్బ పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



మర్తాడు నేలకోటమ్మ తల్లి దేవాలయంలో చోరీ జరిగిన దృశ్యం

# పంట కోత ప్రయోగాలపై మండల స్థాయి శిక్షణ

## మండల వ్యవసాయ అధికారి నాగరాజు..

**అగళి, అక్టోబర్ 15 :**
మండలంలోని రైతు సేవ కేంద్ర సిబ్బందికి పంట కోత ప్రయోగాలపై మండల వ్యవసాయ అధికారి నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా సిబ్బందికి పంట కోత ప్రయోగం ఏవిధంగా చేయాలి దాని యొక్క ప్రాముఖ్యత ఏ పంటలో ఏ రకంగా చేయాలి దానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు



మాట్లాడుతున్న మండల వ్యవసాయ అధికారి నాగరాజు



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఎస్ఓ శంకర్

అదేవిధంగా ఫామ్స్ ని ఏ విధంగా పూర్తి చేయాలి, వాటిని యాప్ లో ఏ విధంగా అప్డేట్ చేయాలి అనే విషయాల గురించి ఏఎస్ఓ శంకర్ చాలా క్లుప్తంగా వివరించారు, అదే విధంగా ఎటువంటి పొరపాట్లు లేకుండా చాలా జాగ్రత్తగా పంట కోత ప్రయోగాలు చేయాలని,ఈపంట నమోదు కూడా ఈనెల 25వ లోపు పూర్తి చేయాలని అలాగే మిగతా అంశాల పైన రైతు సేవ కేంద్రం సిబ్బంది వారీగా సమీక్షించి వాటిని నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగరాజు ఏఎస్ఓ శంకర్ మండలంలోని రైతు సేవా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనసమర్థ్ పోర్టల్‌పై అవగాహన సదస్సు

## ఇన్చార్జ్ ఎంపీడీవో అబ్దుల్ నబి..

**ధర్మవరం. అక్టోబర్ 15:**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సత్య సాయి జిల్లా లీడ్ డిస్టిక్ మేనేజర్ రమణ కుమార్ సహకారంతో ధర్మవరం ఎంపీడీవోఆఫీస్ నందు ఇంచార్జ్ ఎంపీడీవో అబ్దుల్ నబి అధ్యక్షతన జన సమర్థ పోర్టల్ పై ఫీల్డ్ లెవల్ అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీవో అబ్దుల్ నబి మాట్లాడుతూ జనసమర్థ్ పోర్టల్‌లో కేంద్ర ప్రభుత్వ%శీ% స్పాన్సర్ పథకం లు పోర్టల్ నందు దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. సమర్థ పోర్టల్ యూజర్ ఫ్రెండ్లీ పోర్టల్ నందు ఇప్పుడు ప్రధానమంత్రి ముద్ర యోజన, ప్రధాన మంత్రి వివర్స్ ముద్ర యోజన , పి .యం. ఈ .జి.పి , ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన , పీఎం స్వానిధి సంబంధించిన రుణాలు జనసమర్థ్ పోర్టల్ నందు సత్యసాయి జిల్లా వాసులు అందరు నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు. చేనేత అభివృద్ధి అధికారి, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ కృష్ణ రెడ్డి, నాగభూషణ, రామకృష్ణ జనసమర్థ్ పోర్టల్ పై అవగాహన కల్పించారు. ఏ ఈ విద్యుత్ శాఖ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన జనసమర్థ్ పోర్టల్ నందు సులభంగా నమోదు చేయవచ్చు అని తెలిపారు. రాయితీతో మీ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించు కోవచ్చునని, విద్యుత్ బిల్లును తగ్గించుకోండి అని తెలిపారు. ఈ పథకం వల్ల గృహ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుంది అని తెలిపారు.ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం నూతన స్వయం ఉపాధి పథకాలు , సూక్ష్మ తరహా పరిశ్రమలు స్థాపించి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. సంప్రదాయ వృత్తి పని వారికి, గ్రామీణ పట్టనాలలో ఉన్న నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కలిగించడం జరుగుతుందన్నారు. అలాగే చేనేత ముద్ర పథకం చేనేత కార్మికులకు బ్యాంకుల ద్వారా రుణ పరిమితి సౌకర్యం కల్పించుటకు ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది అని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం బిజినెస్ ఏర్పాటుకు , అభివృద్ధికి ఈ పథకం ఉపయోగపడుతుంది అని తెలిపారు. ఈ లోన్ కావాలంటే సిబిల్ స్కోర్ బాగా ఉండాలి . గుర్తింపు కార్డు , బ్యాంకు పాస్ బుక్ , ఉద్యమ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ , బ్యాలెన్స్ షీట్ వివరాలు , యూనిట్ వివరాలుతో జనసమర్థ్ పోర్టల్ నందు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వెలుగు ఏ పి ఎ%శీ% రఘు నాథ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో పి ఎమ్ ఈ జి పి గురించి మాట్లాడుతు సబ్సిడీ 35 శాతము ప్రభుత్వం నుండి లబ్ది పొందవచ్చు అని తెలిపారు. మీ జీవనోపాదికి సంబందించిన అన్ని ఉత్పత్తులకు సబ్సిడీ వర్తిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం మండలం వెలుగు ఏపీఎం వెలుగు సీసీలు , మండలంలోని గ్రామ సచివాలయం సెక్రటరీలు, డబ్ల్యూ ఈ ఏ లు, డిజిటల్ సహాయకులు, అగ్రికల్చర్ , పశు సంవర్ధక , మత్స్య శాఖ కార్యదర్శిలు,మండల ప్రజలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో అవగాహన కలిగిస్తున్న అధికారులు



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సిద్దప్ప

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

## వ్యక్తి మృతి

**రొళ్ల, అక్టోబర్ 15 :**
మండలంలోని కొడగార్లగుట్ట గ్రామం వద్ద 544ఈ జాతీయ రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో వ్యక్తి దుర్మరణం చెందారు.పోలీసు తెలిపిన వివరాలు మేరకు మడకశిర మండలం గోవిందపురం పంచాయతీ డి.గొల్లహట్టి గ్రామానికి చెందిన సిద్ధప్ప (47)దేవరాజు తన కుమార్తె సింధుని ఆగళి కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతుంది. అమ్మాయిని కళాశాలకు వదిలి తిరుగు ప్రయాణంలో కొడగార్లగుట్ట దగ్గరికి వచ్చే పాటికి రొళ్ల గొల్లహట్టి గ్రామానికి చెందిన వెంకటప్ప కూడా ద్విచక్ర వాహనంలో జాతీయ రహదారిపై ముందు వెళ్లుతూ కుడివైపుకు వెళ్లే జి.డి పాళ్యం రోడ్డు కు ద్విచక్ర వాహనాన్ని ఒక్కసారిగా తిప్పడం తో వెనక వైపునుంచి వస్తున్న సిద్దప్ప కూడా చెందిన ద్విచక్ర వాహనం డీ కొనడం తో రెండు ద్విచక్ర వాహనాలు బోల్తా పడ్డాయి. దీంతో వెనక కూర్చొన్న సిద్ధప్ప ఎగిరి రోడ్డుపై పడగా తలకు బలమైన గాయాలు కావడంతో సిద్ధప్ప అక్కడికక్కడే మృతి చెందారు.దేవరాజు వెంకటప్పలు తీవ్ర గాయాల పాలయ్యారు.దేవరాజును 1033 జాతీయ రహదారి వాహనంలో మడకశిర ప్రభుత్వ తరలించారు అక్కడ నుండి హిందూపురం తరలించారు.దేవరాజు వెంకటప్ప ఇద్దరూ మెరుగైన వైద్యం కోసం బెంగళూరు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతుడు సిద్ధప్ప భార్య సుశీలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రొళ్ల ఏఎస్ఐ హీదాయత్ తుల్లా తెలిపారు..




గాయపడిన దేవరాజు

# విద్యను దూరం చేస్తున్న రాజకీయం

## నాన్-లోకల్ వివక్షతో 150 మంది చిన్నారుల భవిత ప్రశ్నార్థకం.. ఫోనిక్స్ గ్లోబల్ స్కూల్ మూసివేత ప్రకటన..

**బత్తలపల్లి, అక్టోబర్ 15:**
మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లిలో కూటమి నాయకులు సృష్టిస్తున్న రాజకీయ జోక్యం, దౌర్జన్యం కారణంగా స్థానిక ఫోనిక్స్ గ్లోబల్ స్కూల్‌లో చదువుతున్న సుమారు 150 మంది చిన్నారుల భవిష్యత్తు అంధకారంలో పడింది. కేవలం స్కూల్ యాజమాన్యం 'స్థానికులు కాదు' అనే ఒకే ఒక్క కారణంతో ముఖ్య కూటమి నాయకులు, కొందరు ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల సహకారంతో సాగిస్తున్న వేధింపులు విద్యా వ్యవస్థకే మాయని మచ్చగా మారింది.2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాల అనుమతుల ప్రక్రియలో డీఈవో అధికారిని సంప్రదించగా, నియోజకవర్గంలోని ముఖ్య కూటమి నాయకులు ప్రభుత్వ అధికారుల విధులకు అడ్డుపడుతున్నారని ఫోనిక్స్ స్కూల్ యాజమాన్యం తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ కారణంగా అనుమతులు పొందడం ఆలస్యమైంది. యాజమాన్యం హైకోర్టులో పోరాడి అనుమతి తెచ్చుకున్నప్పటికీ, స్థానిక కూటమి నాయకుల





బత్తలపల్లిలోని ఫోనెక్స్ గ్లోబల్ స్కూల్



పిల్లలతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు

దౌర్జన్యం ఆగలేదు. ముఖ్యంగా, ఆగస్టు 21న మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో మండలంలోని ముఖ్య కూటమి నాయకులు, కొందరు ప్రైవేటు పాఠశాల యాజమాన్యంతో పాఠశాలలోకి చొరబడి చేసిన దౌర్జన్యం భయాందోళనలు గురిచేసి స్కూల్ ఇన్‌ఛార్జి, కరెస్పాండెంట్‌ను బెదిరించారన్నారు. మీరు గుంటూరు నుండి వచ్చారు, ఇక్కడెలా స్కూల్ పెడతారు, మేము సీమ వాళ్ళం. మీరు నాన్-లోకల్ అంటూ అసభ్య పదజాలంతో దూషించారని, యాజమాన్యాన్ని కించపరిచే విధంగా మాట్లాడారని వారు వాపోయారు.ఈ రాజకీయ జోక్యంతో కీలకమైన యూడీఐఎస్ ఆన్‌లైన్ గడువు ఈనెల 25 పూర్తయ్యేలోగా కూడా అనుమతులు పొందకుండా అడ్డుపడుతున్నారని స్కూల్ ప్రిన్సిపల్ శ్రియా చౌదరి, ఇన్చార్జి సాంబిరెడ్డి ఆరోపించారు.కూటమి నాయకుల, కొందరు ప్రైవేటు పాఠశాల యాజమాన్యం దౌర్జన్యాన్ని, స్థానిక రాజకీయ ఒత్తిడిని తట్టుకోలేక నిస్సహాయత వ్యక్తం చేసిన స్కూల్ యాజమాన్యం.. పాఠశాలను మూసివేస్తున్నట్లు ప్రకటించి, విద్యార్థులను వేరే పాఠశాలలో చేర్చుకోవాలని తల్లిదండ్రులకు సూచించింది.యాజమాన్యం నిర్ణయంపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం తమ పిల్లలతో కలిసి కూడలికి చేరుకుని భారీ ధర్నా నిర్వహించారు. "మా పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు ఆడొద్దు!" అని నినదిస్తూ, తమ పిల్లలను ఇక్కడే చదివిస్తామని, వేరే పాఠశాలలో చేర్చేది లేదని నిరసన తెలిపారు.ఈ దౌర్జన్యం, రాజకీయ వేధింపులు మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే జరుగుతుండటం విచారకరం. 150 మంది చిన్నారుల భవిష్యత్తు ప్రమాదంలో పడిన ఈ అంశాన్ని మంత్రి అత్యంత ముఖ్యమైనదిగా పరిగణించాలి.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని, అధికారులు తమ విధులను నిర్వర్తించేలా, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు. 'నాన్-లోకల్' పేరుతో జరుగుతున్న ఈ వివక్ష, దౌర్జన్యాన్ని కూటమి ప్రభుత్వం నియంత్రించాలని వారు విజ్ఞప్తి చేశారు.



అనుమతి ఇవ్వకపోతే మూసివేస్తాం అని ప్రకటిస్తున్న స్కూల్ యాజమాన్యం

# వైకాపా ఆధ్వర్యంలో రచ్చబండ నిర్వహణ

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 15 :**
ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు పట్టణంలోని 4వ వార్డులో రచ్చబండ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశాన్ని 4వ వార్డు ఇంచార్జ్ కనికే నాగేంద్ర సమన్వయం చేయగా, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప మునిసిపల్ వైస్ చైర్మన్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప గారు, మునిసిపల్ వైస్ చైర్మన్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ గారు మాట్లాడుతూ ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలను తెలుసుకుని, పరిష్కార మార్గాలను కనుగొనడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యం. ప్రజలతో నేరుగా మాట్లాడిన నాయకులు, వారి సమస్యలను శ్రద్ధగా విని, కూటమి టీడీపీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చి పరిష్కారం అయ్యేవిధంగా ప్రజల పక్షాన పోరాటాలు చేయడానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు


రచ్చబండ కార్యాక్రమం నిర్వహిస్తున్న వైకాపా నేతలు



రచ్చబండ కార్యాక్రమంలో మాట్లాడుతున్న మునిసిపల్ వైస్ చైర్మన్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప

# మదాసి, మదారి కురువలకు కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలి

## కురువ సంఘం నేతలు..

**పెద్దకడబూరు, అక్టోబర్ 15 :**
మదాసి, మదారి కురువలకు ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలను జారీ చేయాలని మదాసి, మదారి కురువ సంఘం మండల నాయకులు కేపీ యల్లప్ప, దిట్టికాటి భీరప్ప డిమాండ్ చేశారు. బుధవారం పెద్దకడబూరులో వారు విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మదాసి, మదారి కురువలకు ఎస్సీ కుల ధృవీకరణ పత్రాల జారీ విషయంలో జరుగుతున్న జాప్యంపై అసహనం వ్యక్తం చేశారు. గత 1956 నుంచి 1985 వరకు మదాసి కురువ, మదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇచ్చారని, 1986 నుంచి 2000 సంవత్సరం వరకు తప్పుగా బీసీ సర్టిఫికేట్లు ఇచ్చినట్లు తెలిపారు. అలాగే 2001 నుంచి 2025 ఇప్పటి వరకు కురుబ బీసీ సర్టిఫికెట్లు ఇచ్చి రెవెన్యూ అధికారులు కుల మార్పిడి చేస్తున్నారని విమర్శించారు. ఒకే కులానికి చెందిన వారికి మూడు రకాల కుల ధృవీకరణ పత్రాలను ఇస్తున్నారని, భారతదేశంలో ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి ఏ కులానికి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించి ఈ విషయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్లి మదాసి కురువ, మదారి కురువ వర్గానికి ఎస్సీ కుల ధృవీకరణ పత్రాల జారీకి ఆదేశాలు జారీ చేసి, అధికారుల జాప్యం లేకుండా న్యాయం చేయాలని కోరారు.



కురువ సంఘం మండల నాయకులు

# ప్రధాని మోదీ పర్యటనను వ్యతిరేకిస్తూ కోసిగిలో నిరసన

**కోసిగి, అక్టోబర్ 15 :**
రాయలసీమ ప్రాంతానికి ఏ మాత్రం ప్రయోజనం లేని ప్రధాని పర్యటనను వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బుధవారం నాడు కోసిగిలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు వీరేష్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం సిపిఐ పార్టీ నాయకులు రాముడు, గోపాల్ ,రాజు,లు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన హామీలు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తామని వలసలు నివారించి ఉపాధి కల్పిస్తామని చెప్పి ఇంతవరకు ఒక పైసా కూడా కేటాయించలేదని వారు విమర్శించారు .జీఎస్టీ సుంకాల తగ్గింపు పై కర్నూల్ లో నిర్వహించే సభలో మాట్లాడేందుకు ఈనెల 16 కర్నూలుకు వస్తున్నాడని, రాష్ట్రానికి ప్రధాని రావడం ఇదే మొదటిసారి కాదనివారు అన్నారు. ఇంతకుముందు అనేకసార్లు వచ్చి రాష్ట్రానికి మాత్రం ఎలాంటి ప్రయోజనం కలగలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు .2017లో ప్రధాని మోడీ 28 శాతం వరకు జీఎస్టీ విధించినప్పుడే వామపక్ష పార్టీలు వ్యతిరేకించాయని జీఎస్టీ విధించిన దేశాలు అభివృద్ధి చెందిన దాఖలాలు లేవని చెప్పాయని వారు అన్నారు 2017 నుండి 55 లక్షల కోట్లు ప్రజల నుండి జీఎస్టీ వసూలు చేసిన కేంద్రం 48 వేల కోట్ల భారాన్ని తగ్గించి పండుగ చేసుకుంటుందని వారు విమర్శించారు .రాష్ట్రాలకు తగ్గుతున్న ఆదాయంపై అన్ని రాష్ట్రాలు కేంద్రానికి లేఖ రాసే మన ముఖ్యమంత్రి మాత్రం రాష్ట్రమంతటా వేలాది సభలు జరిపి నరేంద్ర మోడీ జపం చేస్తున్నారని వారు అన్నారు వెనుకబడిన రాయలసీమలో కడప ఉక్కు పరిశ్రమ స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్రపాలకులు హామీ ఇచ్చిన ఇంతవరకు అమలు కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.
అదేవిధంగా విశాఖ ఉక్కును ప్రవేట్ పరం చేయమని చెప్పి 43 యూనిట్ లను ప్రైవేటీకరిస్తూ వేలాది మంది ఉద్యోగులను తొలగిస్తున్నారని వారు అన్నారు కర్నూలు జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో సాగునీరు ప్రాజెక్టులు లేక ఉపాధి పనులు లేక రైతులు వ్యవసాయ కూలీలు సుదూర ప్రాంతాలకు వలసలు పోతున్న సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం కానీ వలసలు నివారణకు గాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు చేపట్టకుండా ప్రజలకు మేలు చేశామని సభలు పెట్టుకోవడం విచారకరమని వారు అన్నారు. ప్రధాని మోడీ పర్యటన వల్ల ప్రజాధనం దుర్వినియోగం తప్ప ప్రజలకు జరిగే మేలు శూన్యమని కావున ప్రజలు మోడీ పర్యటన వ్యతిరేకించాలని వామపక్ష పార్టీలు కోరాయి .ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఎం పార్టీ నాయకులు ఓంకార స్వామి రామకోటి హనుమంతు నాగేంద్ర చిన్నన్న వెంకటేశులు గుర్రం వీరేష్ గోపాల్ ఉలిగయ్య నరసింహులు మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు అమీర్ ఆంజనేయులు ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.


కోసిగి బస్టాండ్‌లో నిరసన తెలుపుతున్న వామపక్షాల నాయకులు

# రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వలేని మోదీ

## గో బ్యాక్‌అంటూ వామపక్షాల ఆందోళన ..

**పెద్దకడబూరు, అక్టోబర్ 15 :**
రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వని, విభజన హామీలు అమలు చేయని ప్రధాని నరేంద్ర మోదీ గో బ్యాక్ అంటూ బుధవారం సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో పెద్దకడబూరులోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి వీరేష్, సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ, సీపీఐ మండల సహాయ కార్యదర్శి కుమ్మరి చంద్ర, సీఐటీయు మండల కార్యదర్శి ఈరన్న మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు నెరవేర్చని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రంలో అడుగు పెట్టే అర్హత లేదన్నారు. జీఎస్టీ సుంకాలు తగ్గింపు కారణంగానే మోదీ కర్నూలుకు వస్తున్నారని ఆరోపించారు. 16 నెలల కాలంలో రాష్ట్రానికి ప్రధానమంత్రి నాలుగు సార్లు వచ్చారని ఒక్క సారైనా ప్రజలకు మేలు చేశారా అని ప్రశ్నించారు. 2017లో ప్రధాని మోదీ 28 శాతం జీఎస్టీ విధించినప్పుడే వామపక్ష పార్టీలు వ్యతిరేకించాయన్నారు. జీఎస్టీ విధించిన దేశాలు అభివృద్ధి చెందిన దాఖలాలు లేవన్నారు. 55 లక్షల కోట్లు ప్రజల నుంచి పిండుకున్న కేంద్రం కేవలం 48వేల కోట్ల భారాన్ని తగ్గించి పండుగ చేసుకో అంటుందని విమర్శించారు. దొంగలించిన సొమ్ము తిరిగి ఇస్తున్నందుకా, విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ చేసేందుకా ప్రజలు దేని కోసం పండుగ జరుపుకోవాలన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక అల్లాడుతుంటే దాని గురించి పట్టించుకోవడంలో , పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యారన్నారు. నల్లధనాన్ని బయటకు తీసి ప్రజలను ధనవంతులు చేస్తానని ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయలేదన్నారు. కనీసం రైతులకు యూరియా కూడా సరఫరా చేయలేని స్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందన్నారు. రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు దేవదాసు, ఓబులేశు, ఆంజనేయ, ఆటో కుంటెన్న, తలారి బాబు, హుస్సేన్, బాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న




మోదీ గో బ్యాక్ అంటూ ఆందోళన నిర్వహిస్తున్న వామపక్షాల నాయకులు

# కర్నూలు మోదీ సభ విజయవంతం చేయాలి

## నందవరం నుంచి 5 వేల మంది తరలింపు..
## బీజేపీ నాయకులు గురురాజు దేశాయ్..

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 15 :**
ఈనెల 16వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని నందవరం బీజేపీ నాయకులు గురురాజు దేశాయ్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం నందవరం బీజేపీ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జీఎస్టీ సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిచ్చాయని, ఇవి మోదీ ఆలోచనలకు ప్రతిబింబమని కొనియాడారు. ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించే దిశగా ప్రభుత్వం జీఎస్టీ సవరణలు తీసుకొచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధి దిశగా కేంద్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. మోదీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని పేర్కొన్నారు. నందవరం మండలం నుంచి సుమారు 5 వేల మంది కార్యకర్తలు, ప్రజలు ఈ సభకు తరలివెళ్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ సభకు పెద్ద ఎత్తున హాజరై ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని గురురాజు దేశాయ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామన్న గౌడు, బిజెపి వాల్మీకి నాయకులు తోట పాండు, బిజెపి నాయకులు కె శివ, డానియల్, మైనారిటీ నాయకులు సుభాన్, కాసిం, గని, నాగలదిన్నె బిజెపి నాయకులు దస్తగిరి, ఎస్‌సి కాలనీ స్కూలు చైర్మన్ పి శివ, నందవరం బిజెపి నాయకులు టీవి మెకానిక్ శ్రీనివాసులు, సోషల్ మీడియ దండు వీరేష్, సిద్దార్థ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీజేపీ నాయకులు గురురాజు దేశాయ్


మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

# పౌష్టికాహారంతో రోగ నిరోధక శక్తి పెంపు

## ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ కుమారి..

**పెద్దకడబూరు, అక్టోబర్ 15 :**
పౌష్టికాహారంతోనే గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు రోగ నిరోధక శక్తి పెంపొందుతుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ కుమారి సూచించారు. బుధవారం పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం నందు అంగన్వాడీ కార్యకర్తలు ఈరమ్మ, మహాదేవి ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ విజయ కుమారి మాట్లాడుతూ పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని, తద్వారా రోగ నిరోధక శక్తి లభిస్తుందని తెలిపారు. పౌష్టికాహారంతో గర్భిణీలు సుఖ ప్రసవం అవుతుందన్నారు. పోషకాలతో కూడిన ఆహారంతో బాలింతలకు శిశువు కావాల్సిన పాలు సమృద్ధిగా లభిస్తాయన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందజేసే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందజేయాలని సూచించారు. చిన్నారులు చేతులను శుభ్రంగా కడుగుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.


పౌష్టికాహారం గురించి వివరిస్తున్న సూపర్ వైజర్ విజయ కుమారి



చిన్నారుల ముందు పౌష్టికాహారాన్ని ప్రదర్శిస్తున్న దృశ్యం. ముగ్గు వేసి పౌష్టికాహారాన్ని ప్రదర్శించిన దృశ్యం

# గూగుల్ రాకతో యువతకు ఉపాధి

## అట్లూరు మండల టిడిపి అధ్యక్షులు బోవిల్ల అమర్నాథ్ రెడ్డి..



**అట్లూరు, అక్టోబర్ 15:**
గూగుల్ రాకతో యువతకు ఉపాధి అని అట్లూరు మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథ్ రెడ్డి అన్నారు. యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో ఒకవైపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మరో వైపు మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమించి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నారన్నారు. 12 నెలలు పాటు శ్రమించి నేషనల్ పాలసీల్లో కూడా మార్పులు చేయించి 2 లక్షల మందికి ఉపాధి కల్పించి రూ.1.33 పెట్టుబడులు పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ కృషి అభినందనీయమన్నారు. దేశంలోనే 15 బిలియన్ డాలర్ల ఎఫ్ఎన్ను సాధించడం ఇదే తొలిసారి అని తెలిపారు. హైదరాబాద్లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, అలా ఇప్పుడు గూగుల్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్ చేంజర్ మారనుందన్నారు. అభివృద్ధి వికేంద్రీకర ణను మాటలకే పరిమితం చేయకుండా శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. ప్రపంచం మొత్తం నేడు సిటీ ఆఫ్ డెస్టినీ వైపే చూస్తుందని, గూగుల్ క్లౌడ్ సంస్థ నేడు మన ప్రభుత్వం ఒప్పందం శుభపరిణామం అన్నారు. ప్రపంచంలోనే అమెరికా తర్వాత అతిపెద్ద, దేశంలోనే తొలి ఏఐ హబన్ను గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయబోతుందని అమర్నాథ్ రెడ్డి అన్నారు. ఈ డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలు మెరుగుపడతాయని తెలిపారు. వివిధ దేశాలకు నేరుగా కంప్యూటర్ డేటా పంపేందుకు, బ్రాడ్ బ్యాండ్ వేగాన్ని పెంచేందుకు సముద్రగర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు గూగుల్ విశాఖలో ఏర్పాటు చేయనుందన్నారు. దేశం మొత్తం గర్వించే సంస్థ రాష్ట్రా నికి వస్తే దేశవ్యాప్తంగా అందరూ ప్రశంసిస్తుంటే వైసీపీ నేతలు స్వాగతించ కుండా గూగుల్ క్లౌడ్ సంస్థకు భూములు ఇవ్వకుండా అడ్డుపడి ఆ సంస్థపై కూడా తప్పుడు ప్రచారం చేసేందుకు కుట్రలు చేయడం దుర్మార్గమన్నారు.


చెరువు వద్ద పూజలు చేస్తున్న కూటమి నేతలు

# వర్దికుప్పం చెరువుకు జల హారతి

**రామకుప్పం, అక్టోబర్ 15:**
మండల పరిధిలోని వర్ది కుప్పం సమీపంలో చెరువు హంద్రీనీవా జలాలతో నిండి మరువ పోయింది. బుధవారం కూటమి నేతలు జల హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని సంవత్సరంలో హంద్రీ-నీవా జలాలు కుపానికి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. దీంతో గత నెల రోజుల పైగా నీరు ప్రవహిస్తూ చెరువులకు పుష్కలంగా నీరు చేరుతుంది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, నరసింహులు,చిన్న కృష్ణ ,చలపతి, నారాయణ చారి, కృష్ణా నాయక్, విశ్వనాథ్, రఫీ,రామరాజు నాయక్, రామకృష్ణప్ప, వెంకటేష్, రవి రెడ్డి, బాలు, సుబ్రి, నియాజ్ తదితరులు పాల్గొన్నారు


శబరిమలకు నడుచుకుంటూ వెళ్తున్న అయ్యప్పలు

# శబరిమలైకు స్వాముల పాదయాత్ర

**ఆదోని, అక్టోబర్ 15:**
ఆదోనిలో వెలసిన విశ్వేశ్వర స్వామి దేవాలయంలో వెలసిన అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి అయ్యప్ప స్వాములు 11మంది శ్రీనివాస ఆచారి గురుస్వామి అధ్వర్యంలో శబరిమలైకు పాదయాత్రగా బుధవారం బయలుదేరారు. ఆదోని నుంచి శబరిమలై వరకు స్వాములో పెద్ద పాదం పాదయాత్ర చేస్తూ స్వామి దర్శనం చేసుకున్నందుకు బయలుదేరారు.


ఆర్ఎంపి క్లినిక్‌ను తనిఖీ చేస్తున్న డిఎంహెచ్ ఓ. డాక్టర్ ఈ బి దేవి

# ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం తనిఖీ

## డిఎంహెచ్ ఓ. డాక్టర్ ఈ బి దేవి..

**యాడికి, అక్టోబర్ 15 :**
యాడికి ప్రభుత్వ వైద్యశాలను డిఎంహెచ్ ఓ. డాక్టర్ ఈ బి దేవి బుధవారం అకస్మాత్తుగా తనిఖీ చేశారు. సక్రమంగా విధులకు హాజరు కాని సిబ్బందికి మెమోలు ఇవ్వాలని ఆదేశించారు. కోనరోడ్‌లో ఆర్‌యంపీ శివశంకరయ్య నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఆకస్మికంగా సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. శివశంకరయ్య నిబంధనలకు విరుద్ధంగా పలు ఇంజక్షన్స్ ,సెలైన్ బాటిల్స్, మందులు గుర్తించడం జరిగింది అలాగే రోగులకు ఇంజెక్షన్స్ వేస్తున్నట్టు గుర్తించి పోలీసుల సమక్షంలో సీజ్ చేయించారు. నోటీస్ అందించారు. మరోసారి చట్ట విరుద్ధంగా వైద్య నిర్వహిస్తే క్రిమినల్ కేసు పెడతామని హెచ్చరించారు.

# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

**బద్వేల్, అక్టోబర్ 15:**
లింగ నిర్ధారణ చేయించడం చట్టరీత్యానేరమని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేట్ అధికారి బి.వెంగయ్య అన్నారు. మండలంలోని అనంతరాజపురంలో బుధవారం విలేజ్ హెల్త్ క్లినిక్లోమరియు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమం గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సి ఆర్ పి అవగాహన కార్యక్రమం జరిగింది . వ్యక్తి స్పృహ కోల్పోతే ఏ విధంగా రక్షించాలో సిహెచ్ఓ శిరీష డెమోన్స్ట్రేషన్ చేసి చూపించడం జరిగింది. ఈ వృత్తిని అంకితభావంతో పని చేస్తామని విద్యార్థినీ విద్యార్థుల చేత ప్రమాణం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమన్నారు. ప్రతి బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. హెల్త్ అసిస్టెంట్లు వీరి జనార్దన్ రావు, శ్రీ రామయ్యలు మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలన్నారు . లార్వా ను నిరోధించడం వలన దోమను అరికట్ట వచ్చున్నారు.

## గూగుల్ రాకతో విశాఖలో సాంకేతిక (టెక్) విప్లవం

### డీసీసీబీ చైర్మన్ మంచూరు..

**బద్వేల్, అక్టోబర్ 15:**
గూగుల్ రాకతో విశాఖలో సాంకేతిక (టెక్) విప్లవం రాబోతుందని ఉమ్మడి కడప జిల్లా డీసీసీబ్యాంక్ చైర్మన్ అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ



విశాఖ ఏఐ సిటీగా మారితే డిజిటల్ ఇండియాలో ఏపీ మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో స్థిరమైన విధానాలు, వేగవంతమైన అనుమతులు, మానవ వనరులు అందుబాటులో ఉండడంతో పలు టెక్ దిగ్గజాలు వస్తున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు దూర దృష్టితో సుమారు 87,500 కోట్లతో సౌత్ ఏషియాలో అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ను విశాఖలో నిర్మిస్తున్నట్లు తెలియజేశారు. ఇది రాష్ట్ర అభివృద్ధికి ఓ మైలు రాయి అని, దీని వలన సుమారు 5 లక్షల మందికి పైగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఐటీ రంగం అభివృద్ధితో రవాణా వ్యాపార రంగాలన్నీ వృద్ధి చెందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంచూరు సూర్యనారాయణ రెడ్డితో పాటు అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సురక్ష యాప్‌తో కల్తీ మద్యం ఆటకట్టు

### ప్రొవిజన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ విన్నీ లతా ..

**ముద్దనూరు, అక్టోబర్ 15:**
ఇటీవల కాలం లో దొరికిన కల్తీ మద్యం కారణంగా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రజల కోసం ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ప్రజలకు అందుబాటులో కి తేవడంతో కల్తీ మద్యానికి అడ్డుకట్ట పడిందని ప్రొవిజన్, ఎక్సైజ్ జ్ ఇన్స్పెక్టర్ వినీలత పేర్కొన్నారు. స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో బుధవారం మద్యం షాపు యజమానులకు, షాపులో అమ్మే అమ్మకం దారులకు, యాప్ అవగాహన కోసం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఈ ఈ యాప్ ను ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకుని ఆ మద్యం బాటిల్ పుట్టుపూర్వోత్తరాలు కనుక్కోవచ్చని అన్నారు. అలాగే బెల్ట్ షాపులు ఎక్కడ నిర్వహించిన, బెల్ట్ షాపులకు అమ్మిన షాపులు సీట్ చేస్తూ వారిపైచర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే సామాన్య ప్రజలు కూడా ఈ యాప్ డౌన్లోడ్ చేసుకుని బాటిల్ పై ఉన్న క్యూర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ మద్యం బాటిల్ ఎక్కడ తయారయింది ఎక్కడినుండి వచ్చింది ఈ షాప్ కు సంబంధించినది తెలుస్తుందని యాప్ ను సామాన్య ప్రజలు కూడా డౌన్లోడ్ చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే ఎక్కడైనా బెల్ట్ షాపులు, నాటు సారా తదితర మత్తు పదార్థాలు విక్రయించిన, ప్రభుత్వ అనుమతులు లేని మత్తు పదార్థాలు తీసుకున్న వెంటనే ఈ ఫోన్ నెంబర్ కు 9440902604 నెంబర్ కు తెలుపవలసినదిగా పేర్కొన్నారు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతయని అన్నారు.



మాట్లాడుతున్న ప్రొవిజన్, ఎక్సైజ్ జ్ ఇన్స్పెక్టర్ వినీలత

## ఉల్లి రైతుకు ఉరేనా..

### ఉల్లి రైతు గోడు ప్రభుత్వానికి పట్టదా. కూటమి తీరు మారాలి.. రైతుకు న్యాయం చేయాలి.. రైతులను ఇబ్బంది పెడితే పుట్టగతులుండవు .. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి..

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 15, :**
కూటమి ప్రభుత్వంలో ఉల్లి రైతుకు ఉరే గతి అని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం నితన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఉల్లి పంట సాగు చేయాలంటే స్వంత భూమి వున్న రైతుకు ఎకరాకు దాదాపు 90 వేలు, కౌలు రైతుకైతే అదే ఎకరాకు 1,10,000 రూపాయల వ్యయం అవుతుందని, ఎకరాకు 40 నుండి 50 క్వింటాళ్ల దిగుబడి లభిస్తుందని, గత ప్రభుత్వంలో 1800- 2500 వరకు ఉల్లి కి ధర పలికెదని, కానీ నేడు అంత కష్టపడి పండించిన రైతుకు గిట్టుబాటు ధర లేక తక్కువ ధరకు అమ్ముకోలేక ప్రక్క రాష్ట్రాలకు వెళ్లినా సరైన ధర లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో ప్రభుత్వం మొదట ఉల్లి అధికంగా పండించే కర్నూలు జిల్లా రైతాంగానికి క్వింటాకు 1200 అందిస్తామని తెలిపి, తిరిగి ప్రభుత్వానికి నష్టమని పేర్కొంటూ హెక్టారు కు 50వేలు ఇస్తామని ప్రకటించారని, కర్నూలు తో పాటు కడప జిల్లాలో కూడా ఉల్లి ని పండిస్తారని వివరించారు. కడప జిల్లా ఉల్లి రైతాంగానికి న్యాయం చేయాలని ఇదివరకే ఎంపీ అవినాష్ రెడ్డి, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘు రామిరెడ్డి కలెక్టర్ కు వినతిపత్రం అందించారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో రైతాంగానికి మనుగడే కరువైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉల్లి రైతులకు ప్రభుత్వం హెక్టారుకు లక్ష రూపాయల సహాయం చేయాలని, ఉల్లి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని తరుణంలో త్వరలో కడప కలెక్టరేట్ ఎదుట 48 గంటల నిరాహార దీక్ష, అప్పటికిస్పందించని తరుణంలో భిక్షాటన చేసి మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘు రామిరెడ్డి ద్వారా జిల్లా రైతాంగానికి తామే సహాయం చేస్తామని వివరించారు.




మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

## కోటి సంతకాల ప్రజా ఉద్యమం

### పోస్టర్ల ఆవిష్కరణ.. మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి..

**దువ్వూరు, అక్టోబర్ 15:**
ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేట్‌పరం చేయకూడదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా దువ్వూరులో మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ ప్రారంభించారు. బుధవారం మండల కేంద్రమైన దువ్వూరులో వైసీపీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం కరపత్రా లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు రఘురామిరెడ్డి మాట్లాడుతూ ప్రతిభా వంతులైన పేద విద్యార్థులకు వైద్య,విద్య పేదోడికి వైద్య సేవలు దూరం చేసేందుకు కూటమి సర్కార్ ప్రయత్నిస్తోందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా పేదలకు ఉచిత విద్య,వైద్యం అందించాలని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీల నిర్మా ణానికి శ్రీకారం చుట్టిందన్నారు. మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 10 నుంచి నవంబర్ 22వ తేదీ వరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణపై పలు నిరసన కార్యక్ర మాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో నిర్మించిన 17మెడికల్ కాలేజీలు వాటిలో 5 మెడికల్ కాలేజిలు పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తిఅయి, ప్రజలకు, విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా మారినా , ప్రస్తుత కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రవేట్ పరం చేస్తున్న తరుణంలో వాటికీ వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్టంలో గ్రామ, గ్రామాలలో ప్రజలనుండి కోటి సంతకాలతో గవర్నర్‌ని కలవాలని ఉద్దేశంతో వైసిపి రాష్ట్ర కమిటి తలపెట్టిన కోటి సంతకాల సేకరణ చేపట్టిందన్నారు. అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, ఎంపిపి కాణాల జయచంద్ర రెడ్డి, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసులరెడ్డి,కోగటం వీరారెడ్డి, చెంద్రాయుడు, రాజగోపాల్ రెడ్డి, పల్లె రామయ్య,మహబూబ్ షరీఫ్ , తుమ్మల మస్తాన్ రెడ్డి, బొంతపల్లె వెంకట సుబ్బారెడ్డి, ఓబుళ కొండారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, చిరాకి మహబూబ్ బాషా, తుమ్మల చిన్నా, వేమిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




కోటి సంతకాల సేకరణ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామి రెడ్డి

## హైటెక్ సిటీతో హైదరాబాద్.. గూగూల్‌తో వైజాగ్

### ఎమ్మెల్యే సునీత..

**అనంతపురం రూరల్, అక్టోబర్ 15 :**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చినట్టుగానే.. ఇప్పుడు వైజాగ్ కు గూగూల్ సంస్థను తీసుకొచ్చారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపుకు, దార్శనికతకు ఇంత కన్నా నిదర్శనం మరొకటి ఉండదన్నారు. ప్రతిష్టాత్మక సాఫ్ట్‌వేర్ సంస్థ గూగుల్ విశాఖలో ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఒక్క గిగావాట్ సామర్థ్యంతో గూగుల్ సంస్థ విశాఖలో ఎఐ హబ్‌ను ఏర్పాటు చేయడం వలన ఐదేళ్లలో 1లక్ష 33వేల కోట్ల పెట్టుబడులను ఆ సంస్థ పెట్టనుందన్నారు.

## మినీ గోకులం షెడ్డుకు భూమి పూజ

### మండల అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి...

**అట్లూరు, అక్టోబర్ 15:**
కూటమి ప్రభుత్వంలో చంద్రన్న సారధ్యంలో అట్లూరు మండలంకు మంచి రోజులు వచ్చాయని, ప్రతి టిడిపి నాయకుడు కార్యకర్త కలసికట్టుగా పనిచేసి అట్లూరు మండలం లో టిడిపి గౌరవం నిలబెడదామని, ప్రతిపక్షాలను మట్టి కనిపించి టిడిపి జెండా ఎగరాలంటే అభివృద్ధి, సంక్షేమం ప్రతి గ్రామంలో నెలకొల్పాలని అట్లూరు మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు పాపుదిప్పు మల్లికార్జున రెడ్డి తెలియజేశారు. బుధవారం అట్లూరు క్రాస్ రోడ్ ఎగువపల్లి బీసీ కాలనీ లోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్ (బాబా), కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల చైర్మన్ బైరగాని సుబ్బమ్మ నూతనంగా 2 లక్షల విలువ గల గోకులం షెడ్డుకు తెలుగు తమ్ముళ్లతో కలిసి భూమి పూజ చేసిన మల్లికార్జున రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్లూరు మండలంలో బలమైన కార్యకర్తల బలం ఉన్న పార్టీ టిడిపి అని,టిడిపి బలం కు అభివృద్ధి, సంక్షేమం తోడైతే భవిష్యత్తు కూటమి ప్రభుత్వానిదే నని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు బోవిల్ల జయకృష్ణారెడ్డి, కళాశాల ఏవో మన్యంసుధాకర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు అల్లం వెంకటసుబ్బయ్య, ఈసీ సుధాకర్ బాబు, ఫీల్డ్ అసిస్టెంట్ నారాయణ,ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



మినీ గోకులం షెడ్డుకు భూమి పూజ చేస్తున్న మండల అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి



మినీ గోకులం షెడ్డుకు భూమి పూజ చేస్తున్న మండల అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి

## గూగుల్‌త ప్రభుత్వం చారిత్రాత్మక ఒప్పందం

### ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ..

**పుట్టపర్తి, అక్టోబర్ 15 :**
ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ డేటా సెంటర్ ఏపీలోని విశాఖలో ఏర్పాటు చేయడం ఎంతో చారిత్రాత్మక నిర్ణయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ప్రధాని నరేంద్ర మోదీ కి, ఏపీ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ,రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## ప్రజల ప్రాణాలతో ఆర్ఎంపీల చెలగాటం

### డివైఎఫ్ఐ నాయకులు..

**బద్వేల్ అక్టోబర్ 15:**
జిల్లాలో ప్రజల ప్రాణాలతో ఆర్ఎంపీ వైద్యులు చెలగాటం ఆడుతున్నారని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆర్ఎంపీ క్లినిక్ సెంటర్లపై విద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం.చిన్ని,వీరనాల శివకుమార్ తెలిపారు. బుధవారం నాడు కడప లో వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిప్యూటీ డీ.ఎం అండ్ హెచ్.ఓ ఉమా మహేశ్వరరావుకి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కడప,బద్వేలు,ప్రొద్దుటూరు,జమ్మలమడుగు,వేంపల్లి, వెల్లటూరు,పెండ్లిమర్రి, పోరుమామిళ్ళ,ప్రాంతాలలో విచ్చలవిడిగా ఆర్ఎంపీ క్లినిక్ సెంటర్ల ఏర్పాటు అయ్యాయి అన్నారు. కూరగాయల మార్కెట్ లాగా ఆర్ఎంపీ క్లినిక్ సెంటర్ల ఏర్పాటు చేసుకొని ఎంబీబీఎస్ డాక్టర్ల లాగా వైద్యం చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు వైద్యం చేస్తున్నారని అన్నారు. నిబంధనల ప్రకారం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని కానీ ఇంజెక్షన్లు, సెలైన్ బాటిళు వంటివి చేస్తున్నారని అన్నారు. తక్కువ ఖర్చు అవుతుందని పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజలు ఆర్ఎంపీ క్లినిక్ సెంటర్ల వద్దకు వెళితే దయాగ్నొస్టిక్ సెంటర్ల వద్ద కమిషన్ పెట్టుకుని రక్తపరీక్షలు ఇతర వంటివి వాటికి అవసరం లేకున్నా రెఫెర్ చేస్తున్నారని అన్నారు. డాక్టర్లలాగా ప్రిస్క్రిప్షన్ రాసి మళ్ళీ కమీషన్ కు మందుల షాపుకు పంపిస్తున్నారని అన్నారు. ఫార్మాసిస్టులు వుండరు,లైసెన్సు ఉండదు కానీ వ్యాపారం చేస్తున్నారని అన్నారు. వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి వెళుతున్నారని అన్నారు. తర్వాత మళ్ళీ క్లినిక్‌లు నడుపుతున్నారని అన్నారు. అందుకు ఉదాహరణనే వేంపల్లి,వెల్లటూరు,జమ్మలమడుగు,బద్వేలులో జరిగిన సంఘటనలే అన్నారు. యదేచ్చగా బహిరంగంగా వైద్యం చేస్తున్నా విద్యా ఆరోగ్య శాఖ అధికారులకు కబడటం లేదన్నారు. దీనిని బట్టి చూస్తే ఆర్ఎంపీ క్లినిక్ ల వద్ద ముడుపులు అందుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయని అన్నారు.
మళ్ళీ ఆర్ఎంపీ క్లినిక్ నడిపే వారే ఆరోపణలు చేసిన,కంప్లైంట్ చేసిన బెదిరింపులకు పాల్పడుతున్నాయని మరికొందరు కులం ప్రస్తావన తెస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆర్ఎంపీ క్లినిక్ సెంటర్ల పై తనిఖీలు నిర్వహించి నిర్వాహుకులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.




వినతిపత్రం అందిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

## చింతకొమ్మదిన్నెలో కుర్చీ రగడ..!

### మండల సమావేశం వేదికపైకి సొసైటీ చైర్మన్.. అభ్యంతరం తెలిపిన వైస్ ఎంపిపి.. ఎంపిడిఓ చెప్పడంతో వెళ్లిపోయిన గంధం మోహన్.. మండలాలకు పాకుతున్న కుర్చీ వివాదాలు.. తలపట్టుకుంటున్న అధికారులు..

**కడప, అక్టోబర్ 15 :**
కడప కుర్చీ కుమ్ములాట సీన్ మండలాలకు పాకుతోంది. కడపలో కొంతకాలంగా దుమారం రేపిన కుర్చీ వివాదం తాజాగా చింతకొమ్మదిన్నె మండల సర్వసభ్య సమావేశంలోనూ ఆవిష్కరించింది. వేదికపై ఉన్న కుర్చీని చూడగానే అక్కడ దర్పం ప్రదర్శించాలనే కోరిక పుడుతుంటుంది. వేదికపై తాను ఆశీనులయ్యే ప్రొటోకాల్ అవకాశాలు ఉన్నాయా లేవా అనేది ఏ మాత్రం పట్టించుకోకుండా తమ హోదానే గుర్తు చేసుకుంటూ కుర్చీ పోరుకు తెరలేపుతున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక కడప మున్సిపల్ కార్పొరేషన్ లో రెండుసార్లు జరిగిన సర్వసభ్య సమావేశంలో కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబుల మధ్య కుర్చీ వివాదం వివాదాస్పదంగా మారి పెద్ద దుమారమే రేపింది. అంతేకాదు ఆగస్టు 15న జరిగిన స్వతంత్ర వేడుకల్లో కూడా ఎమ్మెల్యే కుర్చీ వివాదం మరోసారి తెరపైకి రావడం వివాదానికి, చర్చకు దారి తీసింది .ఇలాంటి వ్యవహారం బుధవారం చింతకొమ్మదిన్నె మండల సర్వసభ్య సమావేశంలో చోటు చేసుకోవడం రసాభాసగా మారింది. బుధవారం చింతకొమ్మదిన్నె ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో సర్వసభ్య సమావేశం ఉప మండలాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ప్రోటోకాల్ ప్రకారం స్టేజ్ పైన మండల అధ్యక్షుడు, ఎమ్మెల్యే మాత్రమే కూర్చోవచ్చు ఎంపీడీవో కూడా స్టేజి పైన ఒకవైపు కూర్చొని మినిట్స్ బుక్కు రాస్తారు. ఎంపీటీసీ లను సభ్యులుగా, సర్పంచులను, సొసైటీ బ్యాంక్ చైర్మన్ లను ఆహ్వానితులుగా పరిగణించడం సర్వసభ్య సమావేశ పరిమితులు .అలా కాకుండా నాగిరెడ్డి పల్లె సొసైటీ చైర్మన్ గంధం మోహన్ బాబు సర్వసభ్య సమావేశం స్టేజి పైన కూర్చోవడంతో ఇన్చార్జి మండల అధ్యక్షుడు స్టేజి పైన కూర్చునే అర్హత మీకు లేదని మీరు కేవలం ఆహ్వానితులు మాత్రమేనని కింద కూర్చోవలసిందిగా చెప్పారు. ఇందుకు గంధం మోహన్ బాబు నిరాకరించి నేను ఇక్కడే కూర్చుంటానని అనడంతో కాసేపు సమావేశం రసాభాసగా మారింది. ఇద్దరి మధ్య వాగ్వాదం జరగడంతో ఎంపీడీవో జోక్యం చేసుకొని సొసైటీ చైర్మన్ గంధం మోహన్ బాబును ప్రోటోకాల్ ప్రకారం మీరు స్టేజి పైన ఉండకూడదని దయచేసి కింద దిగాలని వారిని బలవంతంగా దింపడం జరిగింది .సర్వసభ్య సమావేశంలో వేదిక పైకి ప్రొటోకాల్ లేకుండా కూర్చోవడం ఎంపీటీసీలు సర్పంచులు ఆయన స్టేజి పైకి ఎక్కడం పద్ధతి కాదని ఒకరిలో ఒకరు మాట్లాడుకున్నారు. ఈ వివాదం మండల సర్వసభ్య సమావేశంలో రసాభాసగా మారింది. సమావేశానికి సభ్యులుగా, ఆహ్వానితులుగా కానీ ఇతర హోదాల్లో గాని హాజరయ్యేవారు. ఎంతసేపు కుర్చీల కోసమో, దర్పం కోసమో అన్నట్టుగా కాకుండా ప్రజా సమస్యలపై చర్చించేందుకు దీన్ని వేదికగా తీసుకుంటే ఇలాంటి వివాదాలకు తావు లేకుండా ఉంటుంది .కడప నుంచి చింతకొమ్మదిన్నె చేరిన ఈ కుర్చీ సీన్ జిల్లాలో ఇంకెన్ని చోట్ల పునరావృతం అవుతుందో అని అందరిలో చర్చ జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చాలా చోట్ల నామినేటెడ్ పదవులు రావడంతో ఇలాంటి ప్రోటోకాల్ వివాదాలు వచ్చే పరిస్థితులు కనిపించనుండడంతో స్థానిక సంస్థల అధికారులు తల పట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.



వేదికపై గంధం మోహన్ బాబు



గంధం మోహన్ బాబును దింపుతున్న ఎంపీడీవో

**మండల సమావేశం సాదాసీదాగా..**

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పాల్గొన్న అధికారులు ప్రజాప్రతినిధులు వారి వారి సమస్యలు, పథకాలపై వివరించారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపాలి

### కొత్తపల్లి జీవ వనరుల ఉత్పత్తి కేంద్రం ప్రారంభం..

**ముద్దనూరు, అక్టోబర్ 15:**
రైతులు ఎక్కువ శాతం ప్రకృతి వ్యవసాయం వైపు మక్కువ చూపాలని వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కొత్తపల్లి గ్రామంలో బుధవారం ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాన్ని ద్వారకానాథ్ రెడ్డి పొలంలో సంబంధిత వ్యవసాయ అధికారులు ఏడిఏ రామ్మోహన్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి టిడిపి మండల ఇన్చార్జి శివరామిరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ కె రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి అన్నారు. అలాగే రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం పైన మక్కువ చూపాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రపంచం మొత్తం పకృతి వ్యవసాయం వైపు మక్కువ చూపుతోంది అన్నారు. అలాగే ప్రతీ రైతు తన కున్న పొలంలో కొద్దీ విస్తీర్ణంలో సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వము పకృతి వ్యవసాయము చేసే రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తుంది అన్నారు. ఇందులో భాగంగానే రైతు ద్వారకనాథ్ రెడ్డి పోలంలో జీవ వనరుల ఉత్పత్తి కేంద్రాన్ని నూతనంగా ప్రారంభించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఎంతో మందికి మేలు జరుగుతుంది అన్నారు. ఈ యూనిట్ లో తయారు చేసే కషాయాలు,ఉత్పత్తులు డివిజన్ పరిధిలోని రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపియం వసంత కుమారి మాట్లాడుతూ రైతులు పకృతి వ్యవసాయమ చేయాలి అని తెలిపారు. మండలంలో ప్ర ప్రథమంగా జీవ వనరుల కేంద్రాన్ని నూతనంగా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతా శివరామి రెడ్డి మాట్లాడుతూ రైతులు పకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించి పంటలు సాగు చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ విభాగం యమ్ టి ఆర్.రామ సుధ,యమ్.టి.సుబ్బరాయుడు, ఆత్మ బిటియం రవి కుమార్ రెడ్డి,రైతు సేవా కేంద్ర సిబ్బంది గ్రామ రైతులు, పాల్గొన్నారు.



ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి



ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి



విజన్ హైస్కూల్లో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయుల బృందం , విద్యార్థులు

## విజన్ స్కూల్‌లో అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు

**యాడికి, అక్టోబర్ 15 :**
యాడికి మండల కేంద్రంలోని విజన్ స్కూల్‌లో బుధవారం డా" ఏపీజే అబ్దుల్ కలామ్ జయంతి సందర్భంగా విజన్ ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ ఆయన మధ్య తరగతి కుటుంబంలో జన్మించాడు అని వార్త పత్రికలను పంచుతూ చదువుకున్నారని, ఫిజిక్స్ లో పట్టా పొంది ఇస్రో లో శాస్త్రవేత్త గా పని చేస్తూ భారత రక్షణ విభాగంలో మిస్సైల్స్ ను కనుగొన్నారని, అలాగే గుండె కు అమర్చే స్టెంట్ ను కనుగొన్నారని, అలాగే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉపయోగపడే ట్యాబ్ ను కనుగొని ఎంతో మంది విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారని, అలాగే రాష్ట్రపతి గా పని చేశారని, ఆయన చేసిన సేవలకు గుర్తుగా భారత రత్న అవార్డును భారత ప్రభుత్వం అందజేసిందని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో విజన్ ఉపాధ్యాయ బృందం. విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖ రికార్డులు తనిఖీ

**యాడికి, అక్టోబర్ 15 :**
యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపరిధిలో ఉన్న కమలపాడు సచివాలయాన్ని నేషనల్ క్వాలిటీ అక్సూరెన్స్ స్టాండర్డ్ నేషనల్ కమిట ఆధ్వర్యంలో డాక్టర్ పరమేష్ ఆధ్వర్యంలో అనంతపురం డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీసు నుంచి వచ్చిన శైలజ రికార్డులను తనిఖీ చేశారు. సచివాలయంలో ఏఎన్ఎం. ఎమ్ ఎల్ హెచ్ పి గ్రామంలో గర్భవతులకు బాలింతలకు సేవలు ఎలా అందిస్తున్నది తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎన్ వి బి డి సి ప్రోగ్రాంలో మలేరియా డెంగు చికెన్ గునియా, టైఫాయిడ్ జ్వరాలు గురించి తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు వివరించారు. ప్రతి నెల 9.10వ తేదీలలోమరియు ప్రధానమంత్రి మాతృత్వ వందనయోజన ప్రోగ్రాంలో హైరిస్క్ గర్భవతులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలన్నీ నిర్వహించి తగు సూచనలు సలహాలు అందించాలని డాక్టర్ పరమేశ్వర్ సిబ్బందికి సూచించారు. గర్భవతి 12 వారాల లోపు పేర్లు నమోదు చేసుకోవాలనిన్నారు. ఆశా కార్యకర్తలు కాన్పు అయిన తర్వాత బాలింతలను ఎన్ని పర్యాయములు బిడ్డను తల్లిని పరీక్షించవలనని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పరమేశ్వర్. తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు. సి హెచ్ ఓ జుబేదా. మేల్ అండ్ ఫిమేల్ సూపర్వైజర్లు రాంప్రసాద్ గౌడ్. శోభకుమారి ఎంపీహెచ్ఏ మేల్ అండ్ ఫిమేల్ ఎం ఎల్ హెచ్ పి లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



కమలపాడు సచివాలయంలో రికార్డులు తనిఖీ చేసిన వైద్య అధికారి పరమేశ్వర



వైద్య అధికారి పరమేశ్వరతో కమలపాడు సచివాలయం సిబ్బంది

## ముదిగుబ్బలో ఉచిత వైద్య శిబిరం

**ముదిగుబ్బ, అక్టోబర్ 15:**
అనంతపురం కు చెందిన త్రిబుల్ వన్ మల్టీ హాస్పిటల్ ఎండి సోమసుందర్ నాయక్ ఆధ్వర్యంలో ముదిగుబ్బలో బుధవారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు పాల్గొని ప్రజలకు వివిధ రకాల వ్యాధులకు ఉచిత వైద్య సేవలు అందించారు. కార్యక్రమానికి మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పేద ప్రజల కొరకు ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం సంతోషం అన్నారు. సోమసుందర్ నాయక్ చేస్తున్న ప్రజా సేవలను మనోహర్ అభినందించి పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొని వైద్య సేవలను పొందారు.



మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

## 17న కేంద్ర మంత్రి సోమన్న పర్యటన

**అగళి, అక్టోబర్ 15 :**
కేంద్ర రైల్వే,జల వనరుల శాఖ మంత్రి సోమన్న శుక్రవారం మడకశిరలో పర్యటిస్తారని జడ్పిటిసి ఉమేష్, మండల కన్వీనర్ తిప్పేస్వామి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచప్ప యాదవ్ తెలిపారు. రాయదుర్గం-తుమకూరు రైల్వే పనుల పురోగతిని నేరుగా పరిశీలించేందుకు పావగడ,మడకశిర ప్రాంతాలను సందర్శిస్తారన్నారు. ఉదయం మడకశిర మీదుగా పావగడకు వెళ్లే సందర్భంలో మాజీ ఎమ్మెల్సీ స్వగృహానికి వస్తారన్నారు. అనంతరం పావగడలో పనుల పురోగతిని పరిశీలించి మధ్యాహ్నం 01.00 గంటకు మడకశిర పట్టణ సమీపంలస్తారన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సందర్శించి బెంగళూరుకు తిరిగి వెళ్తారన్నారు.



## ఎఫ్ఏ -2 పరీక్ష కేంద్రం సందర్శన

### ఎంఈఓ-2 చంద్రశేఖర్ నాయుడు..

**అగళి, అక్టోబర్ 15:**
అగళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఎం ఇ ఓ -2 చంద్రశేఖర్ నాయుడు ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు.విద్యార్థులతో విద్యాబోధనల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు ఎఫ్ ఏ టు పరీక్షలు రాస్తున్న తీరును జాగ్రత్తగా శ్రద్ధతో గమనించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మస్తాన్ వలి, ఉపాధ్యాయులు, ఎఫ్ ఏ టు పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఉన్నారు



పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఎంఈఓ-2 చంద్రశేఖర్ నాయుడు. విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎంఈఓ-2 చంద్రశేఖర్ నాయుడు

### ఘనంగా టిడిపి జిల్లా అధ్యక్షుడు

## వెంకటశివుడు యాదవ్ జన్మదిన వేడుకలు

### సన్మానించిన నాయకులు, కార్యకర్తలు..

**గుత్తి, అక్టోబర్ 15:**
గుత్తిలో బుధవారం తెలుగుదేశం పార్టీ జిల్లా కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టణంలోని ఆయన స్వగృహానికి చేరుకుని పెద్ద ఎత్తున కేకులు కట్ చేసి బాన సంచారం పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం పరిధిలోని గుత్తి గుంతకల్లు పామిడి మండలల తో పాటు పెద్దవడుగూరు తాడిపత్రి మండలం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. సందర్భంగా వెంకటసుడు యాదవ్ ను దృశ్యాలు వాళ్ళు కప్పి పూలదండలతో సత్కరించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కమిటీ అధ్యక్షుడుగా రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వివిధ గ్రామాల నుండి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కోరుకున్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయటానికి వివిధ ప్రాంతాల నుండి చేసిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు వెంకట శివుడు యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు



తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు



తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

## బెళుగుప్ప జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు డెస్కులు

### వీర్ బ్యాక్ కంపెనీ వితరణ ..
### వీర్ బ్యాక్ రీజినల్ జనరల్ మేనేజర్ ఓం ప్రకాష్, డివైఇఓ మల్లారెడ్డి.

**బెళుగుప్ప, అక్టోబర్ 15:**
బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు విర్ బ్యాక్ అనిమల్ హెల్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు కార్పొరేట్ సామాజిక అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా సుమారు 2.50 లక్షల విలువ గల విద్యార్థులకు అవసరమైన డెస్కులను ఉచితంగా అందజేశారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విర్ బ్యాక్ అనిమల్ హెల్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రీజనల్ బిజినెస్ మేనేజర్ ఓం ప్రకాష్, డివైఈవో మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివైఈవో మల్లారెడ్డి మాట్లాడుతూ మన ఇంటిలో మన పిల్లలకు పది రూపాయలు ఇవ్వాలంటే ఆలోచించే ఈ రోజుల్లో రెండు లక్షల 50 వేల రూపాయల విలువ గల 50 డిస్కు ఇవ్వడం అది అనంతపురం జిల్లాలోని బెళుగుప్ప పాఠశాలకు ఇవ్వడం సంతోషకరమని ఈ పాఠశాలను గుర్తించడంలో ఇక్కడే వెటర్నరీ డాక్టర్ గా పనిచేసే బదిలీపై వెళ్లిన డాక్టర్ రమేష్ విర్ కంపెనీ వారితో సంప్రదించి ఈ పాఠశాలను సూచించడం సంతోషకరమని బెళుగుప్ప పాఠశాల దాతల సహకారంతో ఈ మధ్యకాలంలో గణనీయంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని విద్యార్థులు ఈ దేస్కులను పాడు చేయకుండా తమ వంతు బాధ్యతగా మీ తరువాతి విద్యార్థులకు కూడా ఇవి ఉపయోగపడాలని ఆకాంక్షించారు. విర్ బ్యాక్ రీజినల్ జనరల్ మేనేజర్ ఓం ప్రకాష్ మాట్లాడుతూ మా కంపెనీ కర్ణాటకలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలలో ఎన్నో కార్యక్రమాలు చేశామని అనంతపురం జిల్లాలో డాక్టర్ రమేష్ సూచన మేరకు ఈ బెళు గుప్ప పాఠశాలలను ఎంచుకోవడం జరిగిందని ఈ సేవా కార్యక్రమం చేయడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, డివైఇఓ మల్లారెడ్డి,వెండర్ శ్రీనివాస్ రెడ్డి చాలా సహాయ, సహకారాలు అందించారని ఈ సేవా కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థుల సౌకర్యార్థం మా కంపెనీ సౌకర్యాలు కల్పించడంలో ముందుంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివైఈవో మల్లారెడ్డి, రీజనల్ బిజినెస్ మేనేజర్ ఓం ప్రకాష్, ఎంఈఓ 2 హరికృష్ణ, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ రుద్రయ్య, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, ఏరియా బిజినెస్ మేనేజర్ రవికుమార్, బిజినెస్ ఆఫీసర్ తిరుపాల్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



విద్యార్థులకు అందించిన డిస్కుతో డివైఇవో, కంపెనీ ప్రతినిధులు



మాట్లాడుతున్న డివైఈవో మల్లారెడ్డి కంపెనీ రీజనల్ బిజినెస్ జనరల్ మేనేజర్ ఓం ప్రకాష్

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

### రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కె .హరిప్రసాద్..

**రోళ్ల, అక్టోబర్ 15 :**
భారత శాస్త్రవేత్త అణుపితామహుడు భారతరత్న మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డా “ఏపీజే అబ్దుల్ కలాం 94 వ జయంతి వేడుకలను లేపాక్షి మండలం చోళ సముద్రం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కే హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు. ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి హరిప్రసాద్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం పుట్టినరోజును 2015 నుండి ప్రపంచ విద్యార్థి దినోత్సవం గా ఐక్యరాజ్యసమితి గుర్తించిందని హరిప్రసాద్ గుర్తు చేశారు. అంతేకాకుండా అబ్దుల్ కలాం ఆదర్శప్రాయులు అంకితభావానికి మారుపేరు లక్ష్యసాధకుడు ఏ పనినైనా ఇష్టంగా చేసే కర్తవ్యసాధకుడు అంటూ అబ్దుల్ కలాం జీవిత చరిత్రను విద్యార్థులకు వివరిస్తూ నేటి విద్యార్థులు ఉపాధ్యాయులు అబ్దుల్ కలాం ని ఆదర్శంగా తీసుకోవాలని హరిప్రసాద్ సూచించారు.పరమత సహనానికి నిజాయితీకి అబ్దుల్ కలాం పెద్దపీట వేశారని అతని బాట కలాం మాట కలాం బాట అందరూ పయనించాలని అతని అడుగుజాడలలో నడవాలని భారతదేశం అఖండ భారతావనిగా వినీల ఆకాశంలో నా దేశం సగం అంటూ మన మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేసిన ఘనత అబ్దుల్ కలాంకి చెందుతుందని హరిప్రసాద్ తెలిపారు. అంతేకాకుండా అనునిత్యం పిల్లలతో విద్యార్థులతో తాను ఉపాధ్యాయునిగా బోధనలు చేస్తూ కలాం జీవితాన్ని త్యాగం చేశారని అంకితం చేశారని హరిప్రసాద్ పిల్లల్లో భావోద్వేగాన్ని నింపారు.ఈ సందర్భంగా విద్యార్థుల చేత కలాం బాట నడుస్తామని కలాంజి సలాంజి అంటూ ప్రతిజ్ఞ చేయించారు.ఒక కవిగా రచయితగా దాదాపు 170 పాటలు రాసి కె. హరిప్రసాద్ స్వంతం చేసుకొన్నారు.ఈ సందర్భంగా అనేక ప్రశంసా పత్రాలు అవార్డులు రివార్డులు జాతీయ రాష్ట్ర అంతర్జాతీయ స్థాయిలో సమావేశాలలో పాల్గొని అందరిని చైతన్య పరుస్తువచ్చారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా కలామ్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెన్స్ టెక్నాలజీ కలాం ఈబుక్‌లో హరిప్రసాద్ రచన అబ్దుల్ కలాం జి సలాం జి అంటూ ప్రచురితమైన పాటను విద్యార్థుల సమక్షంలో పాడి అందరిని రంజింపజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీతారాణి లక్ష్మీదేవి నాగకల్పన విద్యార్థిని విద్యార్థులు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

అంబర వీధిన అస్త్రానివే
అబ్దుల్ కలాముడివే...
విశ్వానికి వెలుగు చూపిన భరతావని ముద్దుబిడ్డవే
తమిళనాడు రామేశ్వరాన జన్మించిన
రామ్ రాబర్ట్ రహీమువే...
పేపర్ బాయ్ గా పని చేస్తూ చదువులమ్మ ఒడిలో మెరిశావే...
పేదవాడి పడవలలో పెరిగిన ప్రెసిడెంట్ వే...
వినీల ఆకాశంలో వెలుగులు విరజిమ్మిన క్షిపణివే...
గగనతలంలో నా భారతదేశం సగమంటూ ఎగిరిన మువన్నెల పతాకానివే...



పాట వినిపిస్తున్న కె.హరిప్రసాద్

ఆశయాల సాధనలో ఆలోచనల్నీ జత చేసి,
ఈ జగతి సిగలో ధ్రువ తారలా నిలిచావే...
యువతకు సమతకు నవతకు లీడ్ ఇండియా 2020 ...
బాల్యానికి భరోసా ,
భావి తరానికి ఆశ శ్వాసగా తన జీవితమే త్యాగంగా ఆదర్శంగా నిలిచావు... శాస్త్రవేత్తగా సామాజికవేత్తగా రాష్ట్రపతిగా సేవలు చేసి భారతరత్నమై వెలిగావు...
కలలు కనండి అన్నావు
కలలు సాకారం చేయండి అన్నావు...
కడకు కన్నీరు మిగిల్చి
భువి నుండి దివి కేగినావు...
రోదసి యాత్రలో క్షిపణి చెంతకు చేరావు...
అవనిలో ఆదర్శంగా
అందరి మదిలో నిలిచావు..
మరో జన్మంటూ ఉంటే
మా భరతావనిలోనే
అబ్దుల్ కలాంగానే పుట్టాలన్నా అంతరిక్షాన్నే శాసించాలి..



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కె. హరిప్రసాద్



ప్రసంగిస్తున్న ఎంపీడీవో లక్ష్మీ నరసింహ

## కావేరి మండల సమాఖ్య 21వ వార్షిక మహాసభ

**ఆత్మకూరు, అక్టోబర్ 15 :**
ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం కావేరి మండల సమాఖ్య 21వ వార్షికోత్సవం నిర్వహించారు. 2023-24 వార్షిక మహాసభ లో జరిగిన తీర్మాణాలపై సమీక్ష చేశారు. 2024-25 ఆడిట్ నివేదిక సమర్పించి కార్యాచరణ ప్రణాళిక ప్రకటించారు. సభ్యత్వం, వాటాధనం రెన్యువల్ జీవనోపాదుల గురించి ఎఫ్ పి ఓ సంఘాల గురించి అవగాహన కల్పించారు. ఈ సమాఖ్య అధ్యక్షురాలిగా లక్ష్మమ్మ కార్యదర్శిగా భవాని ఉపాధ్యక్షురాలుగా లక్ష్మీదేవి, సహాయ కార్యదర్శిగా నాగలక్ష్మి, కోశాధికారిగా వరలక్ష్మి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీ నరసింహ , ఏపిఎం పద్మావతి కెనరా బ్యాంక్ మేనేజర్ గురుమూర్తి, ఫీల్డ్ ఆఫీసర్ చందు, పంచాయతీ సెక్రెటరీ వలి, సీసీలు, వెంకట నారాయణ, శ్రీరాములు, కొండయ్య, సాయి అంజలి, అకౌంటెంట్ అరుణ తదితరులు పాల్గొన్నారు.



బాలిక దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న అంగన్వాడీ వర్కర్లు

## బాలిక దినోత్సవం

**గుత్తి, అక్టోబర్ 15:**
గుత్తి స్వీపర్స్ కాలనీ సచివాలయంకి సంబంధించిన అంగన్వాడి సెంటర్లు ,బీసీ కాలనీ 1, 2 అంగన్వాడి సెంటర్లలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం, గ్లోబల్ హ్యాండ్ వాష్ కార్యక్రమం నిర్వహించారు. గుత్తి మండల పరిధిలోని చెట్నేపల్లి బేతాపల్లి రాజాపురం తొండపాడు మాముదూరు అబ్బే దొడ్డి తదితర గ్రామాల్లోనూ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిశోర బాలికలు సూపర్వైజర్ రాజేశ్వరి, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది ఏఎన్ఎం మరియు ఆశ వర్కర్లు మరియు తదితరులు. మహిళా పోలీస్ వై.రాణి అంగన్వాడీ టీచర్లు నాగమ్మ, అరుణ జ్యోతి ,వీరదాక్షి, శాంతి ఏ ఎన్ ఎం రాజేశ్వరి ఆశ వర్కర్లు కళావతి ,సరోజ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ కొండమ్మ మృతి

**తలుపుల, అక్టోబర్ 15:**
ఓబులరెడ్డి పల్లి మాజీ ఎంపీటీసీ పెనబడి కొండమ్మ(68) బుధవారం ఉదయం9 గంటలకు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె టీడీపీ నుండి ఓబులరెడ్డి పల్లి మొదటి ఎంపీటీసీ గా గెలుపొందారు. ప్రస్తుతం ఆమె కుమారుడు మహేశ్వర రెడ్డి తలుపుల వైస్ ఎంపీపీ గా ఉన్నారు. కాగా ఆమె అంత్య క్రియలు గురువారం ఉదయం ఓబులరెడ్డి పల్లిలో నిర్వహించనున్నారు.






బ్లో అప్..నిత్యామీనన్

# టీవీ షోలో పెళ్లి చేసుకున్న అవికాపై విమర్శలు



ఇవి వస్తాయని ముందే తెలుసన్న నటి చిన్నారి పెళ్లికూతురు'గా విశేష గుర్తింపుపొందిన నటి అవికా గోర్ ఇటీవలే తన ప్రియుడు మిళింద్ చద్వానీని పెళ్లాడిన విషయం తెలిసిందే. అయితే, ఆమె ఓ టీవీ రియాలిటీ షోలో పెళ్లి చేసుకోవడంతో పలు విమర్శలు ఎదురయ్యాయి. ఆమె వెడ్డింగ్ లుక్‌పై కూడా నెట్టింట ట్రోల్స్ వచ్చాయి. తాజాగా దీనిపై ఈ జంట ఘాటుగా స్పందించింది. టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవాలనేది తనకు చిన్నప్పటి కోరిక అని అవికా అన్నారు. తన నిర్ణయం సరైనదేనని చెప్పారు. టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవాలనే నిర్ణయాన్ని మిళింద్‌కు తెలిపినప్పుడు తను అంగీకరించాడు. ప్రజలు విమర్శిస్తారని ముందే చెప్పాడు. డబ్బు కోసమే అలా చేస్తున్నామని విమర్శలు వస్తాయని తెలిపాడు. కానీ, నా నిర్ణయంపై మేమిద్దరం సంతోషంగానే ఉన్నాం. మిళింద్ అంగీకరించడమే నాకు ముఖ్యం. ప్రజల గురించి పట్టించుకోను. ఇక నా పెళ్లి తంతు మొత్తం సంప్రదాయంగా జరిగింది. అందుకే కొందరు నా వెడ్డింగ్ లుక్‌పై ట్రోల్స్ చేస్తున్నారు. ఒకవేళ ఈ ట్రోల్స్ నా భర్త లుక్స్‌పై వచ్చిఉంటే నేను బాధపడేదాన్ని.. ఎందుకంటే ఆయన లుక్‌ను నేను డిజైన్ చేశాను. అలా రానందుకు ఆనందంగా ఉందని అవికా అన్నారు. ఇక టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవడంపై వచ్చిన విమర్శలను ఉద్దేశిస్తూ.. అవికా భర్త మిళింద్ మాట్లాడారు. ఈరోజుల్లో కనీసం 50 మంది ఫొటోగ్రాఫర్లు, వీడియో రికార్డు చేసేవారు లేకుండా ఏ పెళ్లి జరగడం లేదన్నారు. అందరి పెళ్లిళ్లలో ఇలాంటివి కామన్ అన్నారు. అవికా మంచి ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇక ఓ హిందీ రియాలిటీ షోలో సెప్టెంబర్ 30న వీరి వివాహం జరిగిన విషయం తెలిసిందే.

# శ్రీ కమల్ కొత్తసినిమా కత్తిలాంటి కుర్రాడు




శ్రీకమల్ కొత్త సినిమా కత్తిలాంటి కుర్రాడు

ప్రముఖ దర్శకుడు విజయ్ భాస్కర్ తనయుడు శ్రీకమల్ ప్రస్తుతం తెలుగులో హీరోగా నటిస్తున్నాడు. అతని తొలి చిత్రం 'జిలేబీ' 2023లో విడుదలైంది. విశేషం ఏమంటే... ఈ సినిమాను విజయ్ భాస్కరే డైరెక్ట్ చేశారు. జీవిత, రాజశేఖర్ కుమార్తె శివానీ ఇందులో హీరోయిన్. గుంటూరు రామకృష్ణ, అంజు అస్రాని ఈ సినిమా నిర్మించారు. ఇది మలయాళ చిత్రం 'అది కప్యారే కూటమణి' సినిమాకు రీమేక్. అయితే ఈ సినిమా విడుదల సమయంలో ఇక్కట్లు పడ్డారు నిర్మాతలు. తన కొడుకు నటించిన తొలి చిత్రం విడుదలకు సమస్యలు రావడంతో విజయ్ భాస్కర్ అతనితో రెండో సినిమా చేస్తూ దాన్ని ఆయనే నిర్మించారు. అదే 'ఉషా పరిణయం' . శ్రీకమల్ ఫస్ట్ మూవీ 'జిలేబీ' 2023 ఆగస్ట్ నెలాఖరులో విడుదలైతే, సరిగ్గా యేడాది తర్వాత అదే ఆగస్ట్ నెలలో 'ఉషా పరిణయం' మూవీ రిలీజ్ అయ్యింది. ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో ఆడలేదు. ఈ మూవీతో తన్వీ ఆకాంక్ష హీరోయిన్ గా పరిచయం అయ్యింది. ఈ సినిమాను తాము క్వాలిటీతో తీసినా... విడుదల సమయంలో అనుకోని సమస్యలు ఎదురయ్యాయని, వేరే సినిమాలతో పోటీ పడటం ఇష్టం లేక తాము తమ చిత్రాన్ని వాయిదా వేసుకుంటే... అదే రోజుకు మరో పది, పన్నెండు సినిమాలు వచ్చేయని దర్శక నిర్మాత విజయ భాస్కర్ తెలిపారు. 'ఉషాపరిణయం' మూవీ గురించి ఇటీవల ఆయన మాట్లాడుతూ, 'మా అబ్బాయి శ్రీకమల్ ను హీరోగా నిలబెట్టాలని, నటుడిగా మంచి గుర్తింపు తెచ్చిపెట్టాలని 'ఉషా పరిణయం' సినిమాను సొంతంగా తీశాం. దాని ద్వారా ఎంత నష్టపోయామనే విషయాన్ని పక్కన పెడితే... మా ప్రధాన లక్ష్యం ఏదైతే ఉందో దానిని ఒక మేరకు నెరవేర్చగలిగాం. ఆ సినిమా శ్రీకమల్ కు నటుడిగా మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. రాబోయే రోజుల్లో నటుడిగా అతను ఏమిటనేది ఎవరైనా బేరీజు వేసుకోవాలంటే ఆ సినిమా చూడొచ్చు. ఆ మేరకు మేం సక్సెస్ అయ్యాం' అని అన్నారు. ఇప్పుడు అదే ఉత్సాహంతో తన కుమారుడు శ్రీకమల్ తోనే 'కత్తిలాంటి కుర్రాడు' అనే సినిమాను తన దర్శకత్వంలోనే తీయబోతున్నట్టు కె. విజయ భాస్కర్ తెలిపారు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని చెప్పారు.

# శర్వానంద్‌తో శ్రీనువైట్ల మూవీ



శ్రీను వైట్ల ఒకప్పుడు తెలుగులో క్రేజీయెస్ట్ డైరెక్టర్. యువ కథానాయకులతోనే కాదు స్టార్ హీరోలతోనూ సినిమాలు చేసి తన సత్తాను చాటుకున్నారు. శ్రీను వైట్ల దర్శకత్వం వహించిన కొన్ని సినిమాలు బ్లాక్ బస్టర్ సక్సెస్ ను అందుకున్నాయి. అయితే... 2011లో వచ్చిన 'దూకుడు' తర్వాత మళ్ళీ శ్రీను వైట్ల ఆ స్థాయి విజయాన్ని అందుకోలేకపోయారు. అంతేకాదు... 2018లో వచ్చిన 'అమర్ అక్బర్ ఆంథోని' సినిమా తర్వాత ఆయన ఏకంగా ఐదేళ్ళు దర్శకత్వానికి దూరంగా ఉండాల్సి వచ్చింది. ఇక గత యేడాది 'విశ్వం' సినిమాతో మళ్ళీ లైమ్ లైట్ లోకి వచ్చిన శ్రీను వైట్ల... ఆ తర్వాత ఎట్టకేలకు ఓ ప్రాజెక్ట్ ను సెట్ చేయగలిగాడు. 'ఢీ' సినిమా తర్వాత దానికి సీక్వెల్ గా మంచు విష్ణుతోనే శ్రీను వైట్ల సినిమా చేస్తాడనే ప్రకటన వచ్చింది. కానీ అది పట్టాలెక్కలేదు. ఈ లోగా గోపీచంద్ హీరోగా 'విశ్వం' సినిమాను శ్రీను వైట్ల తెరకెక్కించాడు. ఇది థియేటర్లలో పెద్దంత ఆడకపోయినా... ఓటీటీలో బాగానే వీక్షకులను మెప్పించింది. అప్పటి నుండి మరో సినిమాను సెట్ చేసే పనిలో శ్రీను వైట్ల ఉన్నాడు. ఆ మధ్య నితిన్ హీరోగా శ్రీను వైట్ల ఓ సినిమా చేయబోతున్నాడనే ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు శర్వానంద్ తో శ్రీను వైట్ల ప్రాజెక్ట్ లాక్ అయ్యిందని తెలుస్తోంది. 'విశ్వం'కు రచన చేసిన నందు ఈ సినిమాకూ వర్క్ చేస్తున్నాడని అంటున్నారు. శ్రీను వైట్ల చెప్పిన కథ నచ్చడంతో శర్వానంద్ ఈ సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. దాంతో మిగిలిన నటీనటులు, టెక్నీషియన్స్ ను సెట్ చేసే పనిలో శ్రీను వైట్ల ఉన్నాడట. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ అతి త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తుందని, వచ్చే యేడాది ప్రారంభంలో ఇది సెట్స్ పైకి వెళుతుందని అంటున్నారు. మరి శర్వా - శ్రీను వైట్ల తొలి కాంబినేషన్ లో రాబోతున్న ఈ సినిమాతో మరోసారి వీరిద్దరూ సక్సెస్ ట్రాక్ ఎక్కుతారేమో చూడాలి.


Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.